

2లో.. వాసం విజయబాబు(ఫైల్‌ఫోటో)

## అన్నను చంపిన తమ్ముడు...

**మద్యం మత్తులో అన్నను మట్టు పెట్టిన తమ్ముడు..**

ప్రభాతవార్త, వాజేడు :
మధ్యమధ్యలో అన్నను మట్టుపెట్టిన తమ్ముడు సంఘటన ములుగు జిల్లా వాజేడు మండలం కొత్త టేకులగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి వాసం బుల్లబ్బాయి అనే వ్యక్తి ఇంట్లో వాళ్ళతో గొడవపడి తన అన్న వాసం విజయబాబు(30)తో ఘర్షణ పడి పదునైన ఆయుధంతో దాడి చేయగా నుదుటిపైన, ఎడవైపు కన్ను పై మూడు చోట్ల మరియు మీసం మీద పొడవుగా గాయాలు అవడంతో తీవ్ర రక్తస్రావం జరిగి ఆపస్మారక స్థితిలోకి వెళ్ళగా కుటుంబ సభ్యులు 108కి కాల్ చేయగా వారు వచ్చి పరీక్షించగా అప్పటికే మరణించినట్లు..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 10, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


# ఆర్గనైజర్ల దొంగాట...





ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త: రాష్ట్రస్థాయిలో సంచలనం రేపుతున్న నకిలీ మొక్కజొన్న విత్తనాల బాండ్ కంపెనీల బడా మోసాలు మరిన్ని వెలుగులోకి వస్తున్నాయి. వాజేడు,వెంకటాపురం,తాడువాయి, కన్నాయిగూడెం మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విదేశీ బహుళ జాతి కంపెనీల మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుతో నష్టపోయిన రైతుల జాబితాను జిల్లా అధికారులు సేకరించారు. ఒక్కొక్క ఎకరానికి 90 వేల రూపాయల నష్టపరిహారం అందించే దిశగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వేగంగా చర్యలు చేపట్టారు.నకిలీ మొక్కజొన్న విత్తనాల ఆర్గనైజర్ల ఆగడాల వ్యవహారం పై గల్లీ స్థాయిలో మొదలైన రైతుల పోరాటం ఢిల్లీ పీఠాన్ని తాకింది.జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు సైతం వాజేడు వెంకటాపురం మండలాలలో పర్యటించి సమస్య తీవ్రతను గుర్తించి, విదేశీ బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో మరి కొంతమంది ఆర్గనైజర్ల ఆగడాలు తెరమీదికొస్తున్నాయి.

2 లో..

- వెలుగులోకి మరిన్ని మొక్కజొన్న ఆర్గనైజర్ల ఆగడాలు...
- చిన్నబోయినపల్లి కేంద్రంగా యాకూబ్ రెడ్డి దందా...
- ఆలుబాక అడ్డాగా సుంకరి ప్రసాద్ బరితెగింపు..
- బాండ్ మొక్కజొన్న పేరుతో రైతులను నట్టేట ముంచిన యాకూబ్ రెడ్డి, సుంకరి ప్రసాద్...
- రైతులకు మొహం చాటేస్తున్న యాకూబ్ రెడ్డి, సుంకరి ప్రసాద్...
- ఎకరానికి నాలుగు టన్నులు దిగుబడి వస్తుంది అన్నారు...
- ఎకరానికి ఐదు క్వింటాలు కూడా రాలేదని బోరుమంటున్న రైతులు...
- యాకూబ్ రెడ్డి, సుంకరి ప్రసాద్ అక్రమాలపై వ్యవసాయ శాఖ అధికారుల ఆరా...

# సన్నబియ్యానికి పెరిగిన గిరాకీ



2 లో..

- చౌక దుకాణాల ముందు బారులు తీరిన తెల్ల రేషన్ కార్డు హోల్డర్స్
- హనుమకొండ నగరంలో ఎక్కడ చూసినా సన్న బియ్యం సందడి

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం నిరుపేద ప్రజలకు వరంగా మారింది. ఏ రేషన్ షాప్ వద్ద చూసిన గత వారం రోజుల నుండి సన్న బియ్యం సందడి తగ్గటం లేదు. గతంలో దొడ్డు బియ్యం తినలేక అనేకమంది రేషన్ షాపుల ముఖం చూసేవారు కాదు. కానీ ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రవేశ పెట్టడంతో ప్రతి ఒక్క తెల్ల రేషన్ కార్డు హోల్డర్ సన్నబియ్యానికి లైన్ లలో బారులు తీరి నిలుచుంటున్నారు.



16 లో..

# మారుమూల ప్రాంతాల్లో డ్రోన్‌ల సేవలు ఉపయోగపడతాయి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : మారుమూల ప్రాంతాల్లో అంగన్ వాడి సిబ్బంది సేవలకు, రైతులకు ఉపయోగపడే డ్రోన్లు, వైద్య సేవల పరికరాలు జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఈసీఐఎల్ కంపెనీ సిఎస్ఆర్ నిధులు నుండి 20 ఎలక్ట్రానిక్ స్కూటీలు, 12 డ్రోన్ల పంపిణీ చేశారు.

# ఆర్గనైజర్ల దొంగాట...

మొదటిపేజీ తరువాయి

## రైతులకు మొహం చాటేస్తున్న యాకూబ్ రెడ్డి...

ఏటూరు నాగారం మండలం,చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన యాకూబ్ రెడ్డి అనే మొక్కజొన్న విత్తనోత్పత్తి దళారి ఒక ప్రముఖ కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలను మంగపేట మండలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక మండల ప్రాంతాల్లో రైతులకు ఎకరానికి మూడు నుండి నాలుగు టన్నుల దిగుబడి వస్తుందని నమ్మబలికి మొక్కజొన్న విత్తనాలు అంటగట్టాడని రైతుల నుంచి ఆరోపణలు వినబడుతున్నాయి.ఆర్గనైజర్ మాటలు నమ్మి మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుచేసిన గిరిజన రైతులకు కాయ కష్టం కూడా మిగల్లేదని కన్నీటి పర్యంతమవుతున్నారు.90 రోజులకు పైగా చేసిన కష్టానికి ఎకరానికి మిగిలిన అప్పు 35 వేల రూపాయలని ఆవేదన చెందుతున్నారు. మూడు ఎకరాలు మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుచేస్తే... మొత్తం మీద 14 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, సుమారు లక్ష రూపాయల అప్పు మిగిలిందని తమకింక ఆత్మహత్యే శరణ్యమని బోరున విలపిస్తున్నారు.ఈ సమస్య పై వ్యవసాయ శాఖ అధికారుల కూడా దృష్టి సారించారు.రైతులు ఆర్థికంగా నష్టపోయిన అంశంపై ఆర్గనైజర్ యాకూబ్ రెడ్డి వివరణ కొరకు వ్యవసాయ శాఖ అధికారులు ప్రయత్నించిన అందుబాటులోకి రాలేదని పినికిడి.

సరిహద్దులు దాటిన సుంకరి ప్రసాద్ మొక్కజొన్న విత్తనోత్పత్తి దందా...

ఆలుబాక అడ్డాగా సుంకరి ప్రసాద్ మొక్కజొన్న విత్తనోత్పత్తి దందా ములుగు జిల్లా సరిహద్దులు దాటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల వ్యాప్తంగా పాగా వేసింది. ఓ బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీ ఆర్గనైజరును అంటూ, ఎకరానికి నాలుగు టన్నుల దిగుబడి వస్తుందని రైతులకు మొక్కజొన్న విత్తనాలు అంటగట్టినాడని

బాధిత రైతులు వాపోతున్నారు. పంట పక్వానికి వచ్చే దశలో కంకి గింజలు పోసుకోక ఎకరానికి 5 క్వింటాల దిగుబడి కూడా రాలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.బాండ్ మొక్కజొన్న అంటూ, విత్తనాలు నాటిన తర్వాత బాండ్ ఇస్తామని, విత్తనాలు ఇచ్చేటప్పుడు మౌఖికంగా చెప్పిన మాటను మారుస్తూ, నష్టపరిహారం అందించే విషయంలో ముప్పు తిప్పలు పెడుతున్నాడని రైతుల ఆరోపిస్తున్నారు. మొక్కజొన్న విత్తనోత్పత్తి ఆర్గనైజర్ గా చలామణి అవుతున్న ఇతను ఆర్ఎంపీ డాక్టర్ ముసుగులో స్థానికంగా వైద్యం చేస్తున్నాడని సమాచారం.

ఈ ఇద్దరి మొక్కజొన్న విత్తనోత్పత్తి విత్తనాల అక్రమ వ్యవహారంపై వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయి సమాచారం సేకరించే పనిలోని నిమగ్నమై ఉన్నట్లు సమాచారం.

# అన్నను చంపిన తమ్ముడు...



మొదటిపేజీ తరువాయి

నిర్ధారించి వెళ్లిపోయారు. మృతుని చిన్న తమ్ముడు వాసం రాజేంద్రప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంకటాపురం సిఐ బండారు కుమార్ పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

..హత్య కేసులో బిగ్ ట్విస్ట్

మంగళవారం రాత్రి టేకులగూడెంలో జరిగిన హత్య కేసులో బుధవారం సాయంత్రం పెద్ద ట్విస్ట్ జరిగింది. మృతుడని తమ బంధువులు చంపారని భూతగాదాల వల్లనే చంపారని ఆరోపించిన కొద్ది గంటలలో తర్వాత తన చిన్నన్న వాసం పుల్లబ్బాయి తన పెద్దన్న వాసం విజయబాబుని హత్య చేసినట్లు వాసం రాజేంద్రప్రసాద్ పేరూరు పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేశాడు.24 గంటల్లోనే హత్య కేసును చేదించిన పోలీసులు హత్య జరిగిన 24 గంటల్లోనే పేరూరు పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించారు. వెంకటాపురం సిఐ బండారు కుమార్, పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ తమ సిబ్బందితో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి కేసును చేదించారు. మృతుడు విజయ్ బాబు సౌమ్యుడిగా పేరు ఉండడంతో శత్రువులు ఉండరని గ్రహించిన పోలీసులు అనుమానం రాకుండా గ్రామంలో అన్ని కోణాలలో పరిశీలించి హత్య చేసిన వాసం బుల్లబ్బాయి ని అరెస్ట్ చేశారు.

..మాయమైపోతున్న మానవీయ కోణం

అన్నకు ఆపద వస్తే ఆదుకోవాల్సిన తమ్ముడే మద్యానికి డబ్బులు ఇవ్వలేదని కోపంతో హతమార్చిన సంఘటనతో మానవీయ విలువలు అంతరించిపోతున్నాయని తెలియజేస్తుంది. ఆదర్శంగా ఉండాల్సిన అన్నదమ్ముల బంధం మంట కలిసి పోవడంతో పాటు మానవీయకోణం కనుమరుగవుతుందని దీని ద్వారా తెలుస్తుంది సాటి మనిషిని కొట్టాలంటేనే భయపడాల్సిన రోజులనుండి తోడబుట్టిన వారిని చంపే దాకా తీసుకెళుతున్న మానవతా విలువలపై మొక్కున వేలేసుకునే పరిస్థితి వచ్చింది ఇటువంటి పరిస్థితులపై పలువురు వ్యక్తం చేయడమే కాకుండా మానవ విలువలను పెంపొందించే విధంగా మానవీయ కోణాలను ఆవిష్కృతం చేయాలని దానికి తగినదా విధంగా గ్రామాలలో కౌన్సిలింగ్ ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

## సన్నబియ్యానికి పెరిగిన గిరాకీ

మొదటిపేజీ తరువాయి



ఈ పథకం మాకు వరంగా మారిందని మేము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని రేషన్ షాపుల వద్ద బారులు తీరిన జనం ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ సందర్భంగా 51 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ నాగరాజు మాట్లాడుతూ పేద ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని పేద ప్రజలకు కావాల్సిన కూడు, నీడ, గుడ్డ తదితర పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు కట్టుబడి ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం నిరుపేదలకు వరంగా మారిందని రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ నాగరాజు ప్రభాతవార్తకు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల అమలును ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, ఒక కాంగ్రెస్ కార్యకర్తగా చెప్తున్నానని ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో అన్నారు.

## రైతులను దెబ్బతీసిన అకాల భారీ వర్షం

చెన్నారావుపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

పంటలను నమ్ముకొని జీవించే రైతన్నలను మరోసారి ప్రకృతి దెబ్బతీసింది. దీంతో మండలంలో రైతన్నలు అయ్యో దేవుడా ఎంత కష్టం వచ్చిందంటూ తలలు పట్టుకున్నారు. మంగళవారం రాత్రి ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలికి తోడు వర్షం రావడంతో జనాలు రాత్రి అల్లాడి పోయాడు. ప్రస్తుతం మండలంలో వరి, మొక్కజొన్న పంటలు చేతికందే దశకు చేరుకున్నారు. ఇప్పటికే మొక్కజొన్న పంట కోసం ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెట్టారు. మరికొద్దిరోజుల్లో ధాన్యం అమ్మాల్సి ఉండేది. అలాంటిది రాత్రిపూట భారీ వర్షం విరుచుకుపడింది. ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడ్డారు. అటు చీకటి ఇటు వర్షంలో ఏం చేయాలో అర్థంకాక పలు గ్రామాల్లో ధాన్యం వరద ముంపుకు గురైంది. అలాగే వరిపంట గొలుసు విడిచి గింజ అయ్యే సమయంలో వర్షానికి నెలకొరిగింది. ఇక మామిడి తోటలు సైతం దెబ్బతిని కాయలన్ని నేలరాలాయి. అలాగే జల్లి, అమీనాబాద్, ఎల్లాయిగూడెం, ఖాదర్‌పేట, చెన్నారావుపేట, అక్కల్‌చెడ, ముగ్దుంపురం తదితర గ్రామాల్లో ప్రధాన రహదారుల్లో విద్యుత్ స్తంభాలపై చెట్లు నెలకొరిగాయి. దీంతో రాత్రి పూట విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడ్డారు. అమీనాబాద్, పత్తినాయక్‌తండా గ్రామాల్లో కొన్ని ఇండ్లు పూర్తిగా, మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. దీనిపై ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

## గ్రామాల్లో నీటి సమస్యలు లేకుండా చూసుకోవాలి

దుగ్గొండి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

వేసవి కాలంలో గ్రామాల్లో నీటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఎంపిడివో లెక్కల అరుంధతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా నీటి సమస్య ఉంటే బావులను అద్దెకు తీసుకొని గ్రామ ప్రజలకు నీరు అందేవిధంగా సిబ్బంది చేయాలన్నారు.

ఎక్కడైనా పైపులైన్ లీకేజీ అయితే వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు. చేతిపంపులు బోరింగులు రిపేర్లు ఉంటే మరమ్మత్తులు చేయించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం కూలీల సంఖ్యను పెంచే విధంగా చేయాలన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించే విధంగా చేయాలన్నారు. పారిశుద్ధ్య పనులపై సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంటి నల్లపన్నులు వందశాతం అయ్యేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతి కార్యదర్శులు కొండాయిలిరెడ్డి, రాజేంద్రప్రసాద్, వైనాల రాజు, అనందకుమార్, వంశీ, కుమార్, సతీష్‌కుమార్, దిలీప్‌కుమార్, రాజశేఖర్, పులిరఘుపతి, రజిని, స్పందన, స్రవంతి ఎస్.కె.యాస్మిన్, వాణి తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన డిసిసి అధికార ప్రతినిధి

ఖానాపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



మండలంలోని పంట పొలాలను వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి నియోజకవర్గ కన్వీనర్ మాజీ ఎంపిపి తక్కళ్లపల్లి రవీందర్‌రావు బుధవారం పరిశీలించారు. మండలంలోని అయోధ్యనగర్, అశోక్‌నగర్ గ్రామాలలో జాల్‌బంధం, సంగెం శివార్లలో రాత్రి కురిసిన వడగళ్ల వాన రాళ్ల వర్షం వరి పొలాలు, మొక్కజొన్నకు తీవ్రమైన నష్టం జరిగింది. స్థానిక పార్టీ నాయకుల ద్వారా సమాచారాన్ని అందుకొని వేకువ జామునే వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి నియోజకవర్గ కన్వీనర్, మాజీ ఎంపిపి తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఆధ్వర్యంలో పార్టీ బృందం రైతుల పంట పొలాలను పరిశీలించిన సందర్భంలో రైతులు కన్నీటితో విలపించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నోటికందే దశలో వడగండ్ల పాలవడం మాకు అపార నష్టం కలిగిందని మీరే మాకు దిక్కు అంటూ బాధాప్త హృదయంతో వేడుకున్న వారిని ఓదార్చి వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి పంట నష్ట పరిహారం అందించడం కోసం స్థానిక శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి దృష్టికి, రైతుల సమక్షంలో ఫోను ద్వారా సమాచారం అందించి తక్షణం వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి అంచనాలు రూపొందించి తీసుకెళ్లి తగిన నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్‌నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లి శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న, మాజీ వార్డు మెంబర్ పొనుగోటి ప్రవీణ్‌రావు, పార్టీ ఉపాధ్యక్షులు ముసుకు మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఇరుకు ప్రభాకర్‌రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కూస మునీందర్, బొంపెల్లి అనిల్, జాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి ఘటనలో పలువురికి గాయాలు

చెన్నారావుపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త





భార్య భర్తల పంచాయతి విషయంలో జరిగిన దాడిలో పలువురికి గాయాలైన సంఘటన మండలంలో బుధవారం నెలకొంది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాపునగర్ గ్రామానికి చెందిన కొర్ర రవి, కుమార్తె జమునను నెక్కొండ మండలం చర్లతండాలోని బానోతు రాజుకు ఇచ్చి వివాహం జరిపించారు. కొద్ది రోజులు కాపురం సాఫీగా జరిగినా అదనపు కట్నం కోసం వేదించే వారన్నారు. దీంతో సూరిపల్లి గ్రామ సమీపంలో పెద్దమనుషులు పంచాయతీ చేశారన్నారు. ఈ క్రమంలో భర్త రాజు, మామ, చిన్నమామ, అత్తగారి బంధువులు దాడిచేయగా జమున ఆమె పెద్దనాన శంకర్‌లకు గాయాలయ్యాయి. వెంటనే వీరిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా తన భర్త నుండి వారి కుటుంబ సభ్యుల నుండి ప్రాణహాని ఉందని బాదితురాలు జమున పోలీసులకు ఫిర్యాదు చేసిందన్నారు. బాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె భర్త రాజు మరికొందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్‌కాలనిలో బాధిత కుటుంబానికి స్థానికులు అండగా నిలిచారు. గత పది రోజుల క్రితం కాలనికి చెందిన సాంబయ్య ప్రమాదవశాత్తు మృతిచెందాడు. ఈ మేరకు కాలనివాసులు ఐక్యతను చాటుకొని అండగా నిలిచారు. తమవంతు సహాయంగా వారి కుటుంబానికి రూపాయలు పదివేల ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గొడిశాల ప్రభాకర్, గాదె అశోక్, పోతుల రవీందర్, మంచాల సాంబరాజు, పోతుల శేఖర్, బక్క సదయ్య, రూపిక వెంకన్న, గాదె వెంకటేశ్వర్లు, మంచాల రఘు, మంచాల రజినికాంత్, దాసరి రాజు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**ఐనవోలు,ప్రభాతవార్త**

ఈనెల 27న ఎల్కతుర్తి లో జరిగే 25 ఏళ్ల గులాబీ పండుగ (రజతోత్సవ సభకు) బిఆర్ఎస్ నాయ కులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలో రజతోత్సవ స భకి జన సమీకరణ కోసం ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మం త్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లా డుతూ సభను విజయవంతం చే యాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు.బిఆర్ఎస్ పార్టీ బలపేతం కోసం మనం పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదన్నారు. నాడు కెసిఆర్ చేసిన పనులే మనకు శ్రీరా మరక్ష అన్నారు.మోసపూరిత హా మీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు.రైతును రాజు చేసింది కెసిఆర్ అయితే ఆ రైతు వెన్నెముక విరిసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దుయ్యబట్టారు.కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని వారికి అండగా ఉంటానన్నారు.ప్రజలు ఏదో ఈ మోస పూరిత హామీలకు మోసపోయి కాం గ్రెస్కు ఓటేసారని వారికి అర్థమైంది వారిని కూడా చైతన్యవంతం చేసి రైతులకు జరుగుతున్న నష్టానికి మనం అండగా నిలిచి ప్రతి ఒక్కరి ని ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభు త్వ పాలన నుంచి రక్షించాల్సిన అవసరం మనందరికీ ఉందన్నా రు.రానున్న స్థానిక ఎల క్షన్లో మన సత్తా చాటాలన్నారు.రానున్నది మన ప్రభుత్వమే కెసిఆర్ ముఖ్యమంత్రి చేసే దిశగా మనందరం కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు.ఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన 100 సీట్లు మనకు పక్కా వ స్తాయన్నారు.పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుం దన్నారు.ఈ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయా ల్సిందిగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడింది కేసీఆర్....మాజీ మంత్రి కేటీఆర్ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కా పాడింది ఎన్టీ రామారావు అయితే తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కాపా డింది కెసిఆర్ అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.జరిగిన సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి చరవా ణిలో మాట్లాడారు.కార్యకర్తలు అం దరు సమిష్టి కృషితో పనిచేయాలని మీకోసమే దయన్నకు వర్ధన్నపేట ని యోజకవర్గ పూర్తిస్తాయి బా ధ్యత లు కెసిఆర్ అప్పజేప్పారని తెలిపా రు. 27న జరగనున్న రజతోత్సవ సభకు నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఇండ్ల నాగేశ్వరరావు, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్క లపల్లి చంద్రరావు,మాజీ జడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఉస్మాన్ అలీ,వైస్ ఎంపీపీ తంపుల మోహన్, మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ గుంశా వలి, మాజీ ఎంపిటిసి కద్దూరి రా జు, మండల నాయకులు పల్లకొండ సురేష్, బరిగల సదానందం, దుపె ల్లి కొమురయ్య,కావటి స్వామి, నా యకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# రేషన్ బియ్యం అన్నం రుచిచూసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్

**రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 9**

ఈరోజు రాయపర్తి మండలం,కోలాన్ పల్లి గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో,ఇంటి సభ్యులతో కలిసి,సహపక్తి భోజనం చేసి, కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న గౌరవ పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారు కుటుంబ సభ్యులకు ప్రభుత్వ అందిస్తున్న పథకాలు, అందుతున్నాయా అని ఆరాధిసి, భోజనం అందించిన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఎంమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం ఈ పథకం దేశానికి ఆదర్శం అని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు అన్నారు అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబలకు పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు, బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు, ఎమ్మెల్యే గారి వెం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గారు, బ్లాక్ అధ్యక్షుడు, మండల అధ్యక్షుడు,మరియు మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు.

**రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 9**

దాన్యం కొనుగోలులో అవకతవకలు జరుగుతే ఉపేక్షించేది లేదురైతులు పండించిన ప్రతి ధాన్యం గింజాను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలినేడు రాయపర్తి మండల కేంద్రంలోని పిఎసిఎస్ వరి ధ్యాన్య కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని, అధికారులు స్థానిక రైతులతో కలిసి ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి హనుమ్నాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి రాయపర్తి మండ్నలలోని కోలాన్ పల్లి గ్రామంలో ఉన్న ఎఫ్ ఎ సి ఎస్ ప్రభుత్వ వరి ధ్యాన్య కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని, అధికారులు స్థానిక రైతులతో కలిసి ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి హనుమ్నాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి !!రాయపర్తి మండ్నలలోని బురహాన్ పల్లి గ్రామంలో ఉన్న ఐకేపీ ప్రభుత్వ వరి ధ్యాన్య కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని, అధికారులు స్థానిక రైతులతో కలిసి ప్రారంభించిన ..స్థానిక పాలకుర్తి.

**నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి హనుమ్నాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ! !**

అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని,వరంగల్ రైతు సంఘర్షణ సభలో రాహుల్ గాంధీ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రభుత్వం,ప్రభుత్వ మద్దతు సాధారణ రకానికి 2300ఏ గ్రేడ్ రకానికి ,2320 ధరతో పాటు సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇస్తుందని అని తెలిపారు, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు,ధాన్యం కొనుగోలుల్లో అవకతవకలు జరుగుతే కఠిన చర్యలు తీసుకుంటామని, మిల్లర్లు కొత విధిస్తే తగిన చర్యలు ఉంటాయని,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలనీ తెలిపారు,రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని,దళారులను నమ్మి మోసపోదని హితువు పలికారు,వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా,అధికారులు త్వరగా ధాన్యా కొనుగోలను పూర్తి చేయాలని సూచించారు, రైతులకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ వెంట ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా,,సత్య శారద గారు,మరియు బ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, అధికారులు, మండల ముఖ్య నాయకులు,రైతులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,



## నేరాలు-దారుణాలు

# దశదినకర్మకు వస్తూ తిరిగిరాని లోకాలకు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

## భార్య, కుమారుడికి తీవ్రగాయాలు

## వాయిలుబందం గ్రామంలో విశాదం

**గూడూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

తన సమీపబంధువు దశదిన కర్మల కార్యక్రమానికి వస్తూ మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదానికి గురై యువకుడు దుర్మరణం పాలైన సంఘటన మండలంలోని అయోధ్యాపురం శివారు వాయిలుబంధం గ్రామంలో తీవ్ర విశాదాన్ని నింపింది. ఉద్యోగరీత్యా భద్రాచలం సమీపంలో సారపాకలో ఉంటున్న యువకుడు తన భార్య, కుమారుడితో ద్విచక్రవాహనంపై వస్తుండగా బయ్యారం మండలంలోని నామాలపాడు సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. వారు ప్రయాణిస్తున్న





ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొన్న సంఘటనలో వీరు ముగ్గురు తీవ్రంగా గాయపడగా మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో యువకుడు మృతి చెందాడు. అతని భార్య, కుమారుడు తీవ్ర గాయాలపాలయ్యారు. బంధుమిత్రులను కంటతడి పెట్టించిన ఈ సంఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మండలంలోని అయోధ్యాపురం శివారు వాయిలుబంధం గ్రామానికి చెందిన సొక్కం నాగేశ్వర్‌రావు అనే యువకుడు భద్రాద్రి సమీపంలోని సారపాక పేపర్‌మిల్లులో ఉద్యోగం చేస్తూ దాదపు పదిహేనేళ్లుగా అక్కడే ఉంటున్నాడు. అతనికి భార్య సునిత, ఆరేళ్ల కుమారుడు ప్రజ్వల్ ఉన్నారు. కాగా ఇటీవల నాగేశ్వర్‌రావుకు సమీప బంధువు, వరసకు అమ్మమ్మ అయిన ఆది సత్తమ్మ మృతి చెందగా ఆమె దశదిన కర్మ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు భార్య కుమారుడితో కలిసి ఆయన తన ద్విచక్రవాహనంపై బుధవారం ఉదయం గూడూరుకు బయలుదేరాడు. మార్గమధ్యంలో ఇల్లందు దాటిన తర్వాత బయ్యారం మండలంలోని నామాలపాడు సమీపంలో ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టడంతో దానిపై ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే వారిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి చికిత్సకై తరలించగా నాగేశ్వర్‌రావు మృతి చెందాడని, భార్య సునితకు నడుముకు తీవ్రంగా దెబ్బతగిలి ఆమె పరిస్థితి విశమంగా ఉందని, కుమారుడు ప్రజ్వల్‌కు రెండు కాళ్లు విరిగిపోయాయని బంధువులు తెలిపారు. ఆ తర్వాత వీరిద్దరిని మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా నాగేశ్వర్‌రావు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత బుధవారం సాయంత్రం ఆయన స్వగ్రామమైన మండలంలోని వాయిలుబందం గ్రామానికి తరలించారు. రోడ్డు ప్రమాదరూపంలో నాగేశ్వర్‌రావును మృత్యువు కబళించడం జీర్ణించుకోలేని ఆతని బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. తీవ్రంగా గాయపడిన మృతుడి భార్య సునితది కూడా వాయలుబందం గ్రామమే కావడంతో ఆ రెండు కుటుంబాల వారి రోదనకు అంతులేకుండా పోయింది.

# ట్రేడింగ్ కంపెనీలో చోరీ

**కేసముద్రం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

మండలంలోని మహాలక్ష్మి ట్రేడింగ్ కంపెనీలో మంగళవారం రాత్రి చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా తెలిసింది. ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపిన ప్రకారం పట్టణానికి చెందిన గార్లపాటి ప్రమోద్‌కు చెందిన మహాలక్ష్మి ట్రేడింగ్ కంపెనీలో మంగళవారం రాత్రి దొంగలు పడి సుమారు రూ.9.60 లక్షల నగదును ఎత్తుకు వెళ్లారు. కాగా ప్రమోదు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సిసి కెమెరా పుటేజిల ఆధారంగా దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.




# బీజేపీ మహదేవపూర్ మండల క్రియాశీల సభ్యుల సమావేశం

**పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు**

**చల్ల నారాయణ రెడ్డి**

**రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా**

**పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం**

*మహదేవపూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మహదేవపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యుల సమావేశ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డీ హాజరయ్యారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ... రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా, ప్రజలలో పార్టీని ఎలా బలోపేతం చెయ్యాలో దిశా, నిర్దేశం చేయడం జరిగింది. అలాగే త్వరలో మండల కమిటీ వేయడం జరుగుతుందని, ఎవరైతే పార్టీ కోసం కష్టపడి పనిచేస్తాం అనే (భావంతో)సంకల్పం తో వున్నవారు మండల కమిటీ లో పేర్లు ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్,బీజేపీ జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్, మాజీ అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ, ప్రధాన కార్యదర్శి సూరం మహేష్ రెడ్డీ, బొల్లం కిషన్, బీజేపీ నాయకులు చల్ల జనార్దన్, కన్నెబోయిన ఐలయ్య, నాగుల సాయి, అయోధ్య రామయ్య, సోన్నరి శ్యామ్, కొక్కు రాకేష్, సాయి, మహేష్, సంతోష్, సంపత్, రాంకీ, రాకేష్, మధు, సురేష్, లక్ష్మీ మ్రనారాయణ, సోషల్ మీడియా ఇన్చార్జి బల్ల శ్రావణ్ పాల్గొన్నారు.



# గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలి

**బిజెపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి**

**మండలాధ్యక్షుడు బండ శ్రీకాంత్ పటేల్**

*మల్హర్ రావు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు గ్రామంలో గల కమ్యూనిటీ భవనంలో బుధవారం బిజెపి మండలాధ్యక్షుడు బండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పార్టీ క్రియాశీల సభ్యుల సమావేశంనిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమని ప్రతి గ్రామంలోని క్రియాశీల కార్యకర్తలు అందరూ వారి వారి గ్రామంలో ఒకచోట కలిసి పార్టీ సంస్థ గత విషయాల గురించి చర్చించుకోవాలని,అలాగే రేపు జరగబోయే అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం కొరకు అందరూ సంయుక్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించాలని, అలాగే రేపు ఎల్లుండి ప్రతి కార్యకర్త ఇంటి మీద పార్టీ జెండా ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా జరగబోయే సంస్థ గత స్థానిక ఎలక్షన్స్ గురించి మరియు, ఎంపిటిసి, జెడ్పిటిసి,ఎలక్షన్ల గురించి చర్చించుకోవడం జరిగింది. ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ సర్పంచులు వార్డు సభ్యులు గెలవాలని అలాగే సింగిల్ విండో సభ్యులుగా గెలవాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో సభావత్ నాగరాజు లింగన్నపేట అశోక్. గంగాధర్ సమ్మయ్య తోటపల్లి మహేందర్ రెడ్డి రాళ్ల బండి ప్రశాంత్ వెన్నపురెడ్డి తిరుపతిరెడ్డి అంగజాల రాకేష్ ఎస్కే నిశాన్ వేమునూరి సతీష్ రెడ్డి జంగ లక్ష్మీ మ్రనారాయణ కంబాల శ్రీకాంత్ గాదనవేణి రాజయ్య అక్కల రమేష్ ఉరుకొండ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

*మహాముత్తారం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో బుధవారం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ జరిగింది. మహా ముత్తారం గ్రామానికి చెందిన తాటి వెంకటమ్మబాలయ్య దంపతుల కుమారుడు తాటి రాణి వెంకటేశ్వర్లు దంపతులు గుడి ఆవరణలో రూపాయలు 1,20,000 తో విగ్రహం సమకూర్చి బుధవారం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ గొప్పతనాన్ని బహుజనుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్దామని గౌడ సంఘం సభ్యులు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గడ్డం లింగయ్య, సభ్యులు తాటి లచ్చయ్య గౌడ్ మారగొని బాపుగౌడ్, ముక్కెర రాజయ్య గౌడ్, తాటి బాపు గౌడ్, మార్క రాముగౌడ్, ముక్కెర రాజమల్లు గౌడ్, శ్రీపతి సురేష్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, బుర్ర వెంకటేష్ గౌడ్, శ్రీరామ్ రమేష్ గౌడ్,ముక్కెర చంద్రయ్య గౌడ్, వేముల మధు గౌడ్, మార్కా లింగయ్య గౌడ్, గడ్డం శేఖర్గౌడ్, గట్టు మల్లయ్య గౌడ్, కాసగోని శంకర్ గౌడ్ ముత్యాల సదువలి గౌడ్, పాలకుర్తి తిరుపతి గౌడ్ వేముల సమ్మయ్య గౌడ్ రాజేష్ గౌడ్, వేముల వెంకటేష్ గౌడ్ సుధాకర్ గౌడ్, ముక్కెర లచ్చన్నగౌడ్ మార్క శ్రీను గౌడ్ పాల్గొన్నారు.



# మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితునికి 20 సంవత్సరంల జైలు శిక్ష

**రూ. 15 వేల రూపాయల జరిమానా**

*మహాముత్తారం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామానికి అనే వ్యక్తి 2020వ సంవత్సరంలో మండలానికి చెందిన ఒక మైనర్ యువతని అత్యాచారం చేసినందుకు గాను అతనిపై అత్యాచారం ్రమరియు ఫోక్సో చట్టం కింద అప్పుడు అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా ఉన్న ఎస్సై రాజు కేసు నమోదు చేయగా అప్పుడు కాటారం డిఎస్పీగా ఉన్న ప్రస్తుత అడిషనల్ ఎస్పీ భూపాలపల్లి జిల్లా బబోనాల కిషన్ కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేసినారు. కేసు విచారణలో నిందితుడు అర్జున్ పై నేరం రుజువు అయినందున భూపాలపల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తి పి. నారాయణబాబు నిందితునికి 20 సంవత్సరంల జైలు శిక్ష మరియు రూ.15,000 ్ర జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. ఇట్టికేసులో జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విష్ణువర్ధన్ రావు వాదనలు వినిపించగా కోర్టు లైసనింగ్ ఆఫీసర్ జి. వెంకన్న ఏ ఎస్సై ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ కే. రమేష్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే నిందితుడికి శిక్ష విధించడంలో సమర్థవంతంగా పనిచేసిన అప్పటి దర్యాప్తు అధికారిని, కేసు ట్రయల్ లో భాగంగా సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టడానికి కృషి చేసిన ప్రస్తుత కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డిని, సీఐ నాగార్జున రావు, అడవి ముత్తారంఎస్సై పి. మహేందర్ కుమార్ లను, పీపీ, కోర్టు లైజన్నిగ్ ఆఫీసర్, కోర్టు పిసిలను అభినందించినారు.

# కొండగట్టుకు ఆంజనేయ స్వాముల పాదయాత్ర

*కాళేశ్వరం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఆంజనేయ స్వామి దేవాలయం నుండి కాళేశ్వరం గురు స్వామి లక్ష ్మణ్ ఆధ్వర్యంలో సుమారు 25 మంది హనుమాన్ మాలధారణ స్వాములు కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయానికి పాదయాత్రగా బుధవారం బయలుదేరారు అనంతరం స్వాములు మాట్లాడుతూ 12 న కొండగట్టులో జరిగే చిన్న హనుమాన్ జయంతి వేడుక కోసం పాదయాత్ర చేపట్టినట్టు వారు అన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మహదేవపూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలం పెద్దంపెట సబ్ స్టేషన్ పరిధిలోని అంబట్ పల్లి, పెద్దంపేట గ్రామ విద్యుత్ వినియోగదారులకు నేడు గురువారం 33 కేవి లైన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని మహదేవపూర్ మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రకటనలో తెలిపారు.

# కాటారంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**

*కాటారం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



కాటారం మండలంలో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆతుకూరి శ్రీకాంత్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాటారం కేంద్రంగా వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కాటారాన్ని అనుకొని మండలాలు ఉన్నాయని ఐదు మండలాల గాను 1,25,000 జనాభా ఉందని అత్యవసర పరిస్థితి ఏర్పడితే భూపాలపల్లి వంద పడకల తప్పితే, హనుమకొండ లాంటి పట్టణ ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని, గర్భిణీ స్త్రీలైతే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ ఐదు మండలాల్లో సామాన్య, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఉంటున్నారని అన్నారు. కొన్నిసార్లు హాస్పిటల్ తరలించే లోపే ప్రాణాలు పోయే సందర్భాలు ఉన్నాయని అన్నారు. కావున కాటారం కేంద్రంగా ఐసీయూ, మ్యాటర్నిటీ, డయాలసిస్ వంటి అత్యవసర విభాగాలు,24/7 అంబులెన్స్ సేవలు,స్థానిక యువతకు వైద్య రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా కాటారం కేంద్రంగా వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, దీనివల్ల వ్యాపార కేంద్రంగా సబ్ డివిజన్ అభివృద్ధి చెందుతుందని అన్నారు. మంత్రి, జిల్లా అధికారులు దీనిపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 100 పడకల ఆసుపత్రి కోసం పోరాట కార్యచరణను రూపొందిస్తామన అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భూక్య నవీన్, జిల్లా ఉపాధ్యక్షులు అంబాల స్వర్ణలత, బంద్ సుజాత, గుడికందుల దేవేందర్, జిల్లా కమిటీ సభ్యులు తోట జ్ఞానేశ్వరి, బుర్ర స్వాతి, అజ్మీర సరిత, గడ్డం భాస్కర్లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన పుట్ట మధూకర్

*మహదేవపూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామంలో చేకూర్తి రాజేశ్వరి - వెంకటకృష్ణమూర్తి గార్ల కుమారులు చి. ఈశ్వర్, వినయ్ గార్ల దోతీ కట్టు మహోత్సవములో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయ సాధన కోసం ఉద్యమం

## సామాజిక న్యాయ సాధన లక్ష్యంగా కార్మిక వర్గం ముందుకు సాగాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

*ఏప్రిల్ 9, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

ఏప్రిల్ మాసంలో సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుల జయంతులు, వర్ధంతులను (ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి, ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రావు జయంతి, 11న జ్యోతిరావు పూలే జయంతి, ఎప్రిల్ 6న బిటి రణదీవే వర్ధంతి) మహనీయుల మాసంగా సిఐటియు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక న్యాయ ఉద్యమ నిధిని హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో బుధవారం సేకరించారు.. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కుల వివక్షత ఈ దేశంలో ఉందని శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి అయినా ఇప్పటికీ అనేక ప్రభుత్వ కార్యాలయాలలో, పని ప్రదేశాలలో ఉద్యోగులు కార్మికుల మీద ప్రజల మీద వివక్షత కొనసాగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కులం మతం ప్రాంతం లింగ బేధం లాంటి రుగ్మతలు దేశంలోని కార్మిక వర్గాన్ని ఐక్యం కాకుండా చేస్తున్నాయని ఆయన అన్నారు. దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని ఐక్యం కాకుండా దోపిడిదారులు సున్నితమైన అంశాన్ని అడ్డుపెట్టుకుని కుట్ర చేస్తున్నారని తెలిపారు. సామాజిక అణిచివేత వివక్షతకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమరశీల పోరాటాలు నిర్వహించాలని కోరారు. బిజెపి పాలనలో మైనార్టీల మీద మహిళల మీద యదేచ్ఛగా దాడులు జరుగుతున్నాయని వీటిని అరికట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రమేష్ తీవ్రంగా దుయ్యబట్టారు బిజెపి అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా నికరంగా పోరాడకుండా సామాజిక న్యాయాన్ని సాధించలేమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెట్టు రవి, జిఎంహెచ్ యూనియన్ నాయకులు కాయిత కళావతి, ఎలుకటి అనిల్, బి.రాజు, అల్లం వంశీ, శ్రీలత, రజిని, సబీర, రమదేవీ, రాధిక లతో పాటు కార్మికులు పాల్గొన్నారు.



## పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టే మహిళా సమాఖ్య సభ్యులకు అవగాహన కార్యక్రమం

### జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) ఏప్రిల్ 9 :*

పట్టణ పరిధిలోని హన్మకొండ, కాజీపేట, పరకాల, హసన్ పర్తి మండలాలలోని 141 పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టే మహిళా సమాఖ్య సభ్యులకు అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి గణేష్ గారి ఆధ్వర్యంలో జరిగింది జరిగింది. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మరియు ప్రాజెక్టు డైరెక్టర్ మెప్మా వై.వి గణేష్ మాట్లాడుతూ, పట్టణ పరిధిలో గల 141 పాఠశాల లో చదువుతున్న 12000 మంది విద్యార్థులకు సకాలంలో ఏకరూప దుస్తులు అందించాలని సూచించారు. ప్రతీ విద్యార్థి యొక్క కొలతలు తీసుకొని సిద్ధంగా ఉండాలని, నిర్దేశించిన నమూనాలో కుట్టి ఇవ్వాలని, నాణ్యమైన దారం, గుండీలను ఉపయోగించాలని డబుల్ కుట్టు వేయాలని సూచించారు. ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి అబ్బాయిలకు చొక్కా, నిక్కర్, ఆరవ తరగతి నుండి 12 వ తరగతి అబ్బాయిలకు చొక్కా ప్యాంట్ కుట్టాలనీ మరియు 1 వ తరగతి నుండి 3 వ తరగతి చదువుతున్న అమ్మాయిలకు చొక్కా లాంగ్ ఫ్రాక్, 4 వ, 5 వ తరగతి చదువుతున్న అమ్మాయిలకు చొక్కా లంగా అదేవిధంగా 6 నుండి 12 తరగతి అమ్మాయిలకు పంజాబి డ్రస్ కుట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ సంవత్సరం నుండి జతకు 75 రూపాయలు కేటాయించారని చెప్పారు. బట్ట రాగానే కోఆర్డినేటర్లకు అందజేస్తామని తెలిపారు. 31 మే నాటికి పూర్తి స్థాయిలో కుట్టి పాఠశాలలకు అందచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, మెప్మా జిల్లా భాద్యులు రజిత, మండల విద్యాశాఖ అధికారులు మనోజ్, నెహ్రూ, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డు రకం బియ్యంతో స్మగ్లింగ్ !

### సన్న బియ్యంతో కుకింగ్ సన్న బియ్యంతో మాఫియాలకు సర్కార్ చెక్

*( పరకాల ప్రభాత వార్త)*

ఆహార భద్రత రేషన్ కార్డు ఇన్నాళ్లు పంపిణీ చేసిన దొడ్డు రకం బియ్యాన్ని ఇవ్వడంతో లబ్ధిదారులు వాటిని మార్చుకొని ఆ బియ్యాన్ని అమ్ముకునేవారు. ఇదే అదునుగా గ్రామాల్లో, పట్టణాల్లో పంపిణీ చేసిన దొడ్డు రకం బియ్యం పై దళారుల దృష్టి పడింది. ఆ దొడ్డు రకం బియ్యం తీసుకున్నవారు రూ.7నుంచి రూ 10 కిలో చొప్పున దళారులకు అమ్ముకునేవారు. గ్రామాల్లో ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని వాటిని ఖరీదు చేస్తూ మాఫియా డాన్ లు కోట్లకు పడగెత్తారు. అది నిరంతర ప్రక్రియ కొనసాగడం గమనార్హం. లబ్ధిదారులు ప్రభుత్వం ఇస్తున్న దొడ్డు రకం బియ్యం ఎవరు తినడం లేదని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం బియ్యం స్మగ్లింగ్ ను నిలువరించలేక పోయింది. అందుకు పరిష్కారంగా జనానికి సన్న బియ్యం అందించాలని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచింది. సుమారు ఏడాదిన్న తర్వాత సంక్రాంతికి ఇస్తామని ఉగాది నాటికి పంపిణీ ప్రారంభించారు. దాంతో స్మగ్లింగ్ చేస్తున్న మాఫియా డాన్ లకు సర్కారు చెక్ పెట్టినట్లు అయింది. ప్రభుత్వం ప్రతి కుటుంబ సభ్యులకు, సభ్యుల సంఖ్యను బట్టి ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం అందిస్తోంది. దాంతో సుమారుగా అన్ని కుటుంబాల వారికి నెల రోజులు సరిపడా అందుతుండడంతో బియ్యం వ్యాపారుల వద్ద రూ.60,50 లకు బియ్యం ఖరీదు చేయకపోవడం గమనార్హం. ఒకవైపు బియ్యం స్మగ్లింగ్ చేసే మాఫియా వాళ్లకు, ఖరీదు ఎక్కువకు విక్రయిస్తున్న బియ్యం వ్యాపారులకు తిరువర్గాల వారి ఆగడాలకు నియంత్రించినట్లు అయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అందించినట్లుగానే నిత్యవసర వస్తువులైన నూనె, పప్పులు లాంటివి కూడా సరఫరా చేసి రేషన్ కార్డుదారులకు అందించాలని తెల్ల రేషన్ కార్డుదారులు కోరుతున్నారు. నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లాగే పునర్వైభవం సంపూర్ణంగా వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి స్పూర్తి కొనసాగిద్దాం

### పి.డి.ఎస్.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ కుమార్

*ఏప్రిల్ 9, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

బుధవారం ప్రగతిశీ ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కాకతీయ డిగ్రీ కళాశాల కార్యవర్గం ఆధ్వర్యంలో కాకతీయ డిగ్రీ కళాశాలలో జార్జి రెడ్డి 53వ వర్ధంతి సభల వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జి రెడ్డి అమరత్వాన్ని గుర్తు చేసుకుంటూ జిల్లాలో జార్జి రెడ్డి వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరారు. మతోన్మాద ఆర్ఎస్ఎస్ బిజెపి గుండాల చేతిలో జార్జి రెడ్డి అత్యంత దారుణంగా హత్య చేయబడిన జార్జ్ స్పూర్తి ఇంకా విద్యార్థులలో కొనసాగుతూనే ఉందని, పేద బలహీన వర్గాల విద్య కోసం జార్జి రెడ్డి చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శమని అన్నారు, విద్యార్థులు జార్జి రెడ్డిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరుగుతున్న సమస్యల పైన పోరాడాలని వారికి పిలుపునిచ్చారు. మతోన్మాద ఆర్ఎస్ఎస్ ఏబీవీపీ విద్యార్థుల మధ్య కులాలను మతాలను తీసుకొని వచ్చి విద్యార్థుల మధ్య ఘర్షణ వాతావరణాన్ని సృష్టించే కుట్రలు చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలను, కళాశాలలను, యూనివర్సిటీలను బిజెపి ఫాసిస్ట్ ప్రభుత్వం బలహీనపరుస్తుందని వారు తెలిపారు. విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జార్జి రెడ్డి వర్ధంతి సభలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తేజ, కిషోర్, రమ్య, రాజు, రఘు, వెంకట్, దీపిక తదితరులు పాల్గొన్నారు.







## పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల ( అటానమస్ ), హనుమకొండ,మైక్రోబయాలజీ డిపార్ట్మెంట్ రజితోత్సవాలు :

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్ 9 :*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి ), హనుమకొండ, మైక్రోబయాలజీ రజతోత్సవ సందర్భభంగ మైక్రోబయాలజీ శాఖాధిపతి డాక్టర్ జి. రెణుకా, మైక్రోబయాలజీ విభాగం చరిత్ర మరియు విద్యార్థినుల విజయాలను గుర్తుచేసి, విద్యార్థినులను వారి లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రేరేపించారు. ఈ ఉత్సవంలో ప్రిన్సిపల్, ప్రొఫెసర్. బి. చంద్రమోళి, అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు." గత ఇరవై ఐదు సంవత్సరాల కాలంలో, మైక్రోబయాలజీ శాఖ అనేక విజయాలను సాధించిందని, అనేక మంది విద్యార్థినులు కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ప్రవేశాలు సాధించి, ఆందోళనలేని అభ్యసనంతో, మంచి ఉద్యోగాలను



కూడా పొందారని తెలిపారు. ఈ శాఖ ద్వారా విద్యార్థినులు సాధించిన విజయం, వారి కఠిన శ్రమ, విద్యార్థినుల జీవితం మరియు మైక్రోబయాలజీ పరిజ్ఞానం, గమనించి, శాఖ ఆధిపతుల నుంచి ప్రశంసలు అందుకున్నాయి. రజతోత్సవ ఉత్సవాలలో భాగంగా, విద్యార్థినులు కలసి కళాశాల ఆవరణలో వివిధ పండ్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం పర్యావరణంపై అవగాహన పెంచడమే కాకుండా, ఈ తరహా కార్యాక్రమాలు యువతలో పర్యావరణ సంరక్షణ గురించిన ప్రాధాన్యతను పెంచుతాయి. ప్రిన్సిపల్, ప్రొఫెసర్. బి. చంద్రమోళి మాట్లాడుతూ మైక్రోబయాలజీ శాఖ పాఠ్యాంశాలు, ప్రయోగాలు, మరియు పరిశోధనా రంగంలో విద్యార్థినుల నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలను క్రమం తప్పకుండా అందించాలని కొరారు. దీంతో విద్యార్థినులు కేవలం ఒక విజ్ఞానం మీద మాత్రమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే మార్గాలు కూడా నేర్చుకుంటారని చెప్పారు. ఈ 25 సంవత్సరాలలో, మైక్రోబయాలజీ శాఖ విద్యార్థినులు అనేక విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు పొందారు. ఈ శాఖ విద్యార్థినులు తమ పట్టుదల, మరియు ఆత్మవిశ్వాసంతో నూతన గమ్యాలకు చేరుకుం టున్నారు. ఈ సందర్భంగా, ప్రతి విద్యార్థిని, అధ్యాపకులందరికీ ఈ రజతోత్సవ ఘనత స్ఫూర్తి ఇచ్చింది, వారిలో పర్యావరణ సంరక్షణ, విద్య మరియు సామాజిక బాధ్యతలకు ముఖ్యమైన కట్టుబాట్లను పెంపొందించింది.

## హెల్త్ సబ్ సెంటర్ల సేవలను పరిశీలన డీఎంహెచ్వో అప్పయ్య.

*శాయంపేట,ఏప్రిల్ 9, (ప్రభాతవార్త)*

శాయంపేట మండలంలోని హెల్త్ సబ్ సెంటర్లలో రోగులకు అందిస్తున్న టీకాలను డాక్టర్లు అందిస్తున్న సేవలను బుధవారం డిఎంహెచ్వో అప్పయ్య పరిశీలించారు. గట్లకానిపర్తి గ్రామంలో అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి, అంగన్వాడి కేంద్రంలో జరిగే పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు తగు జాగ్రత్తలు సూచించారు. అనంతరం వయవృద్ధులకు హైపర్ టెన్షన్, డయాబెటిస్, మందులు పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి, పెద్దకోడేపాకలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. వీడితోపాటు శాయంపేట మండల వైద్యాధికారి సాయి కృష్ణ, పల్లె దావకాన డాక్టర్లు, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, సిస్టర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సర్కారుకు రిటైర్డ్ ఉద్యోగుల టెన్షన్

**తొమ్మిది వేల మంది ఉద్యోగుల రిటైర్మెంట్**

**ప్రభుత్వంపై పెరగనున్న పింఛన్ల భారం**

**ములుగు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాదిలో ఉద్యోగులు అధిక మొత్తం లో రిటైర్మెంట్ అవుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర సర్కారుపై ఆర్థిక పెనుబారం పడనుంది. ఇప్పటికే సంక్షేమ పథకాలతో ప్రభుత్వంపై అధిక భారం పడడంతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో రిటైర్మెంట్ ఉద్యోగుల కారణంగా ప్రభుత్వానికి కొత్త టెన్షన్ మొదలైంది. 2025!!2026 సంవత్సరంలో సుమారు 9,000 మంది ఉద్యోగులు రిటైర్ అవుతారని అంచనాకు వచ్చారు. దీనివల్ల ప్రభుత్వంపై పింఛన్ భారం పెరగడమే కాకుండా రానున్న రోజుల్లో పింఛన్లు జీతభత్యాలు చెల్లింపులు ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారనున్నాయి. గతంలో ఉద్యోగుల రిటర్మెంట్ వయసు 58 సంవత్సరాలు ఉండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులు ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందన్న కారణంగా కేసీఆర్ సర్కారు 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరానికి రిటైర్మెంట్ వయసును పెంచడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ సర్కారు పోయి రేవంత్ రెడ్డి సర్కారు రావడం, ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడంలో ఇబ్బంది పడుతున్న ప్రభుత్వానికి ఉద్యోగుల రిటైర్మెంట్ గుది పండగ మారింది. ప్రతి సంవత్సరం 9 నుంచి 10000 మంది ఉద్యోగులు రిటైర్ అవుతున్న కారణంగా ప్రభుత్వంపై సుమారు 1000 కోట్ల ఆర్థిక భారం పెరుగుతుంది. అని అధికారులు అంచనాకు వచ్చారు. కొత్త వేతన సవరణ ఒప్పందం పిఆర్సి డీఏ పెంపు కూడా పెండింగ్లో ఉన్నాయి. వీటిని అమలు చేస్తే ఆర్థిక భారం మరింత పెరగనుంది. కొత్త ఉద్యోగాల భర్తీకు జీతాల చెల్లింపులకు ఏటా 36 వేల కోట్ల రూపాయల ప్రభుత్వానికి అవసరం అవుతుంది. ఈ నేపథ్యంలో పింఛన్లు జీతభత్యాల చెల్లింపులపై ఆర్థిక శాఖ దృష్టి సారించింది. ప్రభుత్వం తెలంగాణ ఉద్యోగుల రిటర్మెంట్లు వయస్సు పెంచేందుకు నిర్ణయం తీసుకున్నప్పటికి నిరుద్యోగుల్లో వ్యతిరేకత వస్తుందని కారణంగా ప్రస్తుతం ఉద్యోగ విరమణ వయసును 61 సంవత్సరాలకి పెంచడం జరిగింది. 2021!!22 సంవత్సరం నుండి 2023!!24 మార్చి వరకు రిటర్మెంట్ల సంఖ్య తక్కువగా ఉన్నాయి అయితే 25!!26 ఆర్థిక సంవత్సరంలో 9,000 మందికి పైగా ఉద్యోగులు రిటైర్ అవుతారని అధికారులు అంచనాకు రావడంతో దీనికి సంబంధించిన ఆర్థిక వివరాలను ఆర్థిక శాఖ సేకరిస్తుంది రిటర్మెంట్ తర్వాత చెల్లించాల్సిన డబ్బులు కొత్త ఉద్యోగాలు భర్తీకి అవసరం ఉన్న నిధులపై ప్రభుత్వం ఆరా తీస్తుంది. గత పది ఏళ్లలో పింఛన్ల చెల్లింపులు భారం ఎక్కువగా పెరిగిన నేపథ్యంలో నిధుల చెల్లింపు సిద్ధం చేస్తుంది. ఇప్పటికే సంక్షేమ పథకాల అమలుకు ఉద్యోగుల జీతాలు చెల్లింపులతో సతమతమవుతున్న సర్కారుకు ఉద్యోగుల రిటైన్మెంట్ వారికి సెటిల్మెంట్ చేయడం తలనొప్పిగా మారింది.

# ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.**

**ములుగు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఈ నెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో ఇంటర్ పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణ పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు. ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 712 మంది పరీక్ష రాస్తున్నారని తెలిపారు. 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 521 మంది పరీక్షలు రాస్తున్నారని అన్నారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్



స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసేవారికి అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి జి. పాణిని, డిఎం అండ్ హెచ్ ఓ గోపాలరావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి అప్పని జయదేవ్, పంచాయతీరాజ్, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు సైనికుల్లా కష్టపడాలి

**.బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం**



**ములుగు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఈరోజు బిజెపి పార్టీ జిల్లా కార్యా లయం లో బిజెపి మండల అధ్యక్షులు రాయంచు.నాగరాజు అధ్యక్షతన క్రియాశీలక సభ్యులచే మండల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం గారు పాల్గొని, బిజెపి పార్టీ రెండు సీట్లతో మొదలై ఈరోజు వరుసగా మూడుసార్లు అధికారం లోకి రావడం జరిగిందని, అధికారంలోకి వచ్చిన ఈ 11 సంవత్సరాల లో నరేంద్ర మోడీ గారు ఎన్నో పథకాలు తీసుకొచ్చారని, అదేవిధంగా సాధ్యం కాదు అనేవి కూడా సుసాధ్యం అయ్యేలా చేశాడని అన్నారు. పల్లెటూరు నుండి మొదలు పెడితే పట్నం వరకు కూడా ఉండే ప్రతి ఒక్క పథకంలో కేంద్ర ప్రభుత్వ నిధులు ఉన్నాయని అన్నారు. కాబట్టి ప్రతి కార్యకర్త కూడా తప్పనిసరిగా ఈ యొక్క పథకాలను నరేంద్ర మోడీ గారు చేసే పనులను ప్రతి ఊరిలో ప్రతి ఒక్కరికి తెలిసేలా వివరించాలని అన్నారు. దీనివలన రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించుకునే అవకాశం మనకు దక్కుతుందని అదేవిధంగా రాష్ట్రంలో కూడా రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చే విధంగా సాధ్యమవుతుందని అన్నారు. బిజెపి పార్టీలో కార్యకర్తలే బలమని, కార్యకర్తలకు ఎంతో విలువ ఇస్తుందని, ప్రతి కార్యకర్త ఒక సైనికుడు వలె పనిచేసి అధికారం లోకి వచ్చేలా కష్టపడాలని దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా చలో గావ్ అభియాన్ చలో బస్తి అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రతి క్రియాశీలక సభ్యుడు ఒక్కొక్క ఊరిని ఎంచుకొని ఆ ఊరిలో పర్యటించాలని అన్నారు. అదేవిధంగా ఏప్రిల్ 14న జరిగే అంబేద్కర్ జయంతిని కూడా ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, జినుకుల కృష్ణకర్ రావు, కార్యాలయ కార్యదర్శి దొంతి రెడ్డి రవి రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దండిగ వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి బై కాని మహేందర్, నాయకులు ఏరువ పాపి రెడ్డి, లింగంపల్లి రవీందర్ రావు, కొత్తపెల్లి విజేందర్, గుండెబోయిన శ్రీహరి గౌడ్, గొంగళ్ల గట్టయ్య, బొజ్జ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా బార్ సోసియేషన్ ఎన్నికలు

**అధ్యక్షులుగా వేణుగోపాల చారి ప్రధాన కార్యదర్శిగా రంగోలి**

**బిక్షపతికోశాధికారిగా బానోత్ స్వామి దాస్**

**ములుగు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ములుగు జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ చక్రవర్తుల వేణుగోపాలచారీ , ప్రధాన కార్యదర్శి గా శ్రీ రంగోజు బిక్షపతి, ఉపాధ్యక్షులుగా శ్రీ మేకల మహేందర్, కోశాధికారిగా శ్రీ బానోత్ స్వామిదాస్, సంయుక్త కార్యదర్శి గా శ్రీ ఒరుగంటి రాజేందర్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి గా రాచర్ల రాజ్ కుమార్, ఈ సి మెంబర్లు గా మేకల అశోక్, రంగోజు సూర్యం ఎన్నుకోబడ్డారు. ఎలక్షన్ అధికారులు గా శ్రీ దామల్ల సుధాకర్ మరియు మంద విజయ్ కుమార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# వడదెబ్బ ఆరోగ్య కార్యక్రమాలపై జూమ్ మీటింగ్

**ప్రజారోగ్యంపై శ్రద్ధ వహించాలి**

**డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాలరావు**



**ములుగు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ములుగు జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడిల్ హెల్త్ ప్రొవైడర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలతో, వడదెబ్బ మరియు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల మీద జూమ్!! మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ, జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పథక ప్రాంతాలను గుర్తించడము మరియు అక్కడ పనిచేసే కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం, పంపిణీ చేయడం మీద రోజువారి నివేదికను జిల్లా కార్యాలయానికి పంపాలని, లేనియెడల అలసత్వం వహిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రాంతాలే కాకుండా మిర్చి తోటలలో, వ్యవసాయ పనులలో, ఇసుక క్వారీలలో పనిచేసే కూలీలకు, ఓఆర్ఎస్ పాకెట్లను పంచడంతోపాటు ఎండ తీవ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని వివరించారు. దానితోపాటు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల మీద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా సమీక్షను నిర్వహించి, తక్కువ పని సామర్థం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులను, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ లను మరియు ఆరోగ్య కార్యకర్తలను హెచ్చరించారు. పనితీరును మెరుగుపరుచుకోవాలని లక్ష్యాలను సాధించాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్. పవన్ కుమార్ డాక్టర్. చంద్రకాంత్ డాక్టర్ .రణధీర్, డెమో .సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ఎస్ ఓ స్వరూప రాణి, మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు డిడిఎం ప్రవీణ్ మొదలవారు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం తోనే భారత సుస్థిరత

**ప్రభాత వార్త వాజేడు** భారత రాజ్యాంగంతోనే భారతదేశం సుస్థిరితంగా ఉంటుందని ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ వర్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జంగాలపల్లి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగం లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు కల్పించిన ప్రాథమిక హక్కుల గురించి అవగాహన కల్పించి, ప్రాథమిక హక్కులను కేవలం రాజ్యాంగం మాత్రమే కాపాడగలుగుతుందని ఆయన అన్నారు. దేశంలో ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ప్రాథమిక హక్కులను కాలరాస్తూ అరాచకాలు సృష్టిస్తుందని అన్నారు, ప్రజలంతా ఏకమై సంఘటితంగా పోరాటం చేసి మన హక్కులను మనం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, బొడెబోయిన కృష్ణ, ఖాజవలి, ఎట్టి పాపారావు, అనుముల సంజీవ తోలేం రవికుమార్, తల్లడి నానిబాబు తదితరులు పాల్గొన్నారు



# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రాస్తారోకో

**వడగండ్ల వానకు దెబ్బతిన్న పొలాలకు ఎకరాకు 50 వేల నష్టపరిహారం చెల్లించాలి.**
**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి.**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** గోవిందరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం లక్నవరం చెరువు కింది రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తుమ్మల వెంకటరెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాట్లాడుతూ, ఈనెల ఏడో తారీఖున సాయంత్రం పడ్డ వడగండ్ల వానకు లక్నవరం చెరువు కింద 6000 ఎకరాలకు పైగా దెబ్బతిన్నాయని వందలాది ఎకరాల మామిడి తోట పూర్తిగా దెబ్బ తిన్నాయని పేర్కొన్నారు .అంతే కాకుండా ప్రభుత్వం గతంలో పంట దెబ్బతింటే ఎక్కడ కూడా సర్వే చేసి నష్టపరిహారం అందించలేదని పేర్కొన్నారు రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా పెద్ద ఎత్తున వడగండ్లు పడి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని వెంటనే ఎకరాకు 50,000 నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఏజెన్సీలో అనేకమంది పేద రైతులకు పట్టాలు లేవని అంతేకాకుండా కౌలు రైతులు కూడా పూర్తిగా దెబ్బతిన్నారని సర్వేలో కాస్తులో ఉన్న రైతులకు మాత్రమే నష్టపరిహారం అందించాలని ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మూడు రోజుల కింద వందలాది ఇండ్లు రేకులు లేచిపోయి పూర్తిగా దెబ్బ తింటే తెల్లారి వాన బడి అయోమయం పరిస్థితిలో ఇల్లు కూలిపోయిన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారికి తక్షణ సాయం కూడా అందలేదని అంతేకాకుండా పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లకు ఐదు లక్షల రూపాయలు సహాయం చేయాలని డిమాండ్ చేశారు వ్యవసాయ అధికారులు పారదర్శకంగా సర్వే చేయాలని రైతు భూమిని చూసి నమోదు చేయాలని పేర్కొన్నారు రా స్తారోకో చేస్తున్న సమయంలో ఎస్ ఐ జోక్యం చేసుకొని సమస్యని నేను పరిష్కరిస్తారని ఎమ్మార్వో కి దరఖాస్తు ఇవ్వండని పేర్కొన్నారు. అనంతరం రైతులు ర్యాలీగా తాహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేసి వినతిపత్రం ఇచ్చినారు ఈ కార్యక్రమంలో రైతులు భూక్య దేవా నాయక్ ఎక్స్ సర్పంచ్ లాకావత్ నరసింహా నాయక్, గూడూరు శ్రీనివాసరావు ,రావి నాగర్జున, తుంగపాటి మధు, సమ్మిరెడ్డి, మల్లారెడ్డి ,సామ చిట్టిబాబు తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు గుండు రామస్వామి తీగల ఆ దిరెడ్డి, సోమ మల్లారెడ్డి, అజ్మీర సురేష్ ,భూక్య మంగ్య నాయక్ ,రెండేళ్ల మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు..



# ఏటూర్‌నాగారం వార్త

## ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాల పట్టివేత

*తరిగొప్పుల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత మత్తు పదార్థాలను ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ జి. శ్రీదేవి హెచ్చరించారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం తనిఖీలు నిర్వ హిస్తుండగా తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన తెరాల నరసింహులు కిరాణా దుకాణంలో సుమారు 13వేల రూపాయల విలువగల నిషేధిత అంబర్ గుట్కా ప్యాకెట్లు పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. తరిగొప్పుల పరిసర గ్రామాలలో మత్తు పదార్థాలను విక్రయిస్తున్నారని, తెలిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

# అడవంతా అగ్ర మాగం

**గాలి దుమారానికి కూలిన చెట్లు,**
**తాడ్వాయి మండలంలో బీవత్సవం సృష్టించె.**
**తాడ్వాయి సమీపంలో భారీ మొత్తంలో చెట్లుకూలె,**
**తలపట్టుకున్న అటవీశాఖ అధికారులు.**



**తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రీల్ ౦౯)**వరుసగా రెండురోజుల పాటు గాలిదుమారం సృష్టించిన భీవత్సవానికి తాడ్వాయి సమీపం లోని అడవిలో చెట్లు పెద్దమొత్తంలో కూలాయి. తాడ్వాయి నుంచి మేడారం వెల్లేదారిలో గల అడవంతా గత ఏడాది తుఫాను గాలిదుమారం కు బోడిగుడెం ఏరియాలో రోడ్ కు ఆరు కిలోమీటర్లు చెట్లన్నీ కూలాయి వేలాది చెట్లు మధ్యకు విరిగిపడ్డాయి. కోట్లాదిరూపాయలు నష్టాన్ని చవిచూశాయి. ఆ నష్టం నుంచి ఇటు ప్రభుత్వం అటు అటవీశాఖ భారీమొత్తంలో నష్టాన్ని చూపించాయి. గత ఏడాడాది ఆగస్టు 31 లో ఈ దుర్ఘటన జరిగింది. సోమ,,మంగళ రెండురోజులు గాలి దుమారం వీయడం మూలంగా వరి,మిర్చీ, పంటలతో పాటుగా ఇండ్లపై రేకులు కొట్టుకు పోయాయి. ఇదేక్రమంలో తాడ్వాయి మీదుగా బొడిగూడెం అడవులను గాలిదుమారం పోయింది. బలమైన గాలిదుమారం పోవడం తో చెట్లుదాదాపుగా సగానికి విరిగిపడ్డాయి. అటవీశాఖ అదికారులు ఆశ్చర్య పోయారు.అటవీపై గాలిదుమారం పడటం ఇదిరెండో దఫాగా ఎడమ, కుడివైపుగా ఆట ఆడుకుందంటున్నారు. బొడిగూడ మిదునుంచి కొండపర్తి మిదుగా పోవడంతో యాభై ఎకరాల విస్తీర్ణంలో చెట్లువిరిగి పడ్డాయి. ఇంకా ఆ సంఘటన నుంచి తేరుకోలేదు. మళ్లీ భీవత్సవం సృష్టించింది. పెద్దమొత్తంలో చెట్లుకూలడం మూలంగా ఏమిచేయలో తోచడం లేదంటున్నారు.ఆటవీరక్షనచర్యలు చేపడతం!గతంలో జరిగిన సంఘటన పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నాం. పై అధికారుల ఆదేశాల మేరకు మళ్లి గాలిదుమారం వీచిందొ ఏక్కడ చెట్లు దెబ్బతిన్నాయె అడవంతా తిరిగి పరశీలిస్తున్నాము అని అటవిశాఖ రేంజర్ వైల్డలేఫ్ తాడ్వాయి జంతువు విభాగం తెలిపారు అడవి భాగావిస్తీర్ణంలో ఉన్నందున రెండురోజులు పడుతుంది. ఏమేరకు చెట్లు పడ్డాయె తెల్సుకుంటామని వివరణ తెలిపారు.

## పోతుల రాములు ఆర్థిక సహాయం

*బచ్చన్నపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన గద్ధ బాలమణి కుటుంబానికి ఆర్థిక సహాయంగా పోతుల రాములు యాదవ్ రూ.5వేలు అందజేయడం జరిగింది. వీరి వెంట బుడిగే రామచంద్ర, కోక్కలకొండబాబు నర్సింగ, ఎల్లేష్, దత్తరపు లాజర్, శ్రీపతి అనిల్ కుమార్, మామిడి ఐలయ్య, సంగమల్ల మల్లేశ్, నీల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11న దిశ సమావేశం

### - జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత

*జనగామ టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*

ఈనెల 11వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశం మందిరంలో దిశ (జిల్లా అభివృద్ధి సహకార మానిటరింగ్ కమిటీ) సమావేశమును వరంగల్ పార్లమెంట్ సభ్యుల ఆమోదంతో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించబడుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సంబంధిత గౌరవ ప్రజాప్రతినిధులు సంబంధిత జిల్లా అధికారులు హాజరుకావాలని ఆమె ప్రకటన ద్వారా కోరారు.

# కలెక్టర్ దృష్టికి నార్లాపురం పాఠశాల సమస్యలు

**పాఠశాను సందర్శించిన అధికారులు,**
**గాలి దుమారంతో ఆగ మాగం,**
**బారీగా నష్ట పరచిన వడగండ్ల వాన**
**,పైకప్పు రేకులు కొట్టుకుపోయె.**



**తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రిల్ ౦౯)** మండలంలోని నార్లాపురం పాఠశాల భవనం పైకప్పు గాలికి కొట్టుకు పోయింది. రెండురోజులుగ గాలిదుమారంతో వర్షంకురుస్తుంది. చిన్నబడి, హైస్కూల్ భవనాల పైకప్పు రేకులు కొట్టుకు పోయాయి. ఈవిషయం తెల్సుకున్న అధి కారులు సందర్శించారు. ఎంపిడిఓ,, తహాశీల్దార్, ఎం పీ ఓ లు పాఠశాలను సందర్శించి పరశీలించారు. జరిగిన విషయాన్ని అధికారు లు తరగతి గదులలోకి వెల్లి పరశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటన మళ్లీ రావద్దని సమ్మక్క సారలమ్మ దేవతలు కాపాడాలని దేవతలను వేడుకున్నారు. తరగతులను నిర్వహించ కుండా ఉందన్నారు. వర్షం రాకపోతె ఆరుబయట చెట్లకింద విద్యాబోదన సాగుతుంది. వరిస్థితి కష్టంగా ఉందని రెండు పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాద్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరిత్యం నార్లాపురం పాఠశాలల పై ప్రతాపం చూపించిందని తెలిపారు. ఎంపిడిఓ వసునా వాణి,తహాశీల్దార్ సురేష్ కుమార్, డి పి ఓ దేవరాజు, ఎంపి ఓ శ్రీదర్ రావుల కు తెలుపుతూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన ఎంతో భాదకసమని అధికారులు ఆశ్చర్యపోయారు. కలెక్టర్ దివాకర్ టి ఎస్ దృష్టికి నివేదిక పంపిస్తామన్నారు. తక్షన చర్యలు చేపడితేనే బాగుంటుందని అన్నారు. ప్రకృతి బీవత్సవం నార్లాపురం పాఠశాలలపై చూపడం దురదృష్టకరమన్నారు. ములుగుజిల్లాలోనె నార్లాపురం పాఠశాలల పై కప్పులు మొత్తానికి లేకుండా కొట్టుకు పోయి కలకలం రేపింది.

## ప్రతిమహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

*దుగ్గొండి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరి చేయడంతో ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రశాంతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లలిత అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మజూరి చేసి ఆర్టీసి బస్సుకు 30 లక్షలు మంజూరి చేసిన సందర్భంగా మహిళా సంఘాలు బుదవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి మహిళా సంఘంలో సభ్యత్వం పొంది వడ్డిలేని రుణాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రజిత, వీఏల సంఘం మండల అధ్యక్షులు నరిగె బాబు, సీఏలు సుజాత, మాధవి, అశోక్, సంధ్య, సీసీలు పద్మ, సంధ్యారాణి, వీవో అధ్యక్షులు సుమలత, మధురబాయి తదితరులు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*చెన్నారావుపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం మండల నాయకులు జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు మండలంలో అకాల భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలను ధాన్యాన్ని బుదవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంటాలు వేసేందుకు సిద్ధంగా ఉంచిన ధాన్యం ఇలా వర్షానికి కొట్టుకుపోయిం దన్నారు. ఇవేకాకుండా వరిపంటలు సైతం నెలకొరిగాయన్నారు. అలాగే మామిడితోటలు దెబ్బతిని రైతన్నలు తీవ్రంగా నష్టపోయారన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి తక్షణమే దెబ్బతిన్న పంటలను సర్వే చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, రాజు, స్వరూప, లక్ష్మి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయం

**భూపాలపల్లి ఎమ్మెల్యే**

**గండ్రసత్యనారాయణ రావు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా**

**కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, జాబ్ మేళా నిర్వహించే టాస్క్ కంపెనీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ఈ నెల 26 న నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారుఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోటాస్క్ కంపెనీ నిర్వహిస్తున్న జాబ్ మేళా లో ప్రముఖ కంపెనీలు పాల్గొంటు న్నట్లు తెలిపారు. 700 కంపెనీలు పాల్గొంటున్న ఈ జాబ్ మేళా లో 10 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 26వ తేదీన నిర్వహించే జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఈ జాబ్ మేళా కార్యక్రమంపై గ్రామ గ్రామాన విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే జాబ్ మేళా కు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరవుతారని తెల్పారు. క్యూ ఆర్ కోడ్ లో దరఖాస్తు ఉంటుందని విద్యార్హతలు ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని వారు 26వ తేదీన నిర్భహించే జాబ్ మేళా స్టాళ్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు. 10 వతరగతి నుండి డిగ్రీలు, పిజీలు ఇతర పై చదువులు చదువుకున్న నిరుద్యోగ యువత కు గొప్ప అవకాశమని అన్నారు. మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో అవగాహన కల్పించాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. మందులు, ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. ప్రతి ఇంటికి జాబ్ మేళా సమాచారం తెలిసేలా మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమపై గ్రామ స్థాయిలో అధికారులు నిరుద్యోగ యువతను గుర్తించి వారి పూర్తి బయో డేటా నివేదిక తయారు చేయాలని తెలిపారు. అట్టి జాభితా మేరకు అర్హతలు బట్టి వారికి అవకాశాలు కల్పనకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. జాబ్ మేళా రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ పై యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ జాబ్ మేళాలో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదే రోజున నియమక ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ నిరుద్యోగ ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెడు వ్యసనాలకు బానిస కాకుండా యువత కు ఈ జాబ్ మేళా ద్వారా ఉపాధి లభిస్తుందని తెలిపారు. దూరం అని కాకుండా ఎక్కడ అవకాశం వస్తే ఆ జిల్లాకు వెళ్లాలని, నేను కలెక్టర్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ ఉద్యోగం చేస్తున్నామని అన్నారు. యువతి ,యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ శాఖ ద్వారా కూడా పెద్ద ఎత్తున జాబ్ మేళా పై ప్రచారం కల్పిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కేటీపీఎస్ సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వృద్ధాశ్రమంలో వైద్యశిబిరం

**- వృద్ధులు తరుచు ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలి**

**- జిల్లా సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్**

జనగామ టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :




వృద్ధులకు వయసులో తరుచా ఆరోగ్యసమస్యలు తలెత్తుతుంటాయని, వీటన్నింటికీ భయపడకుండా తరుచుగా ఆరోగ్యపరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డిస్ట్రిక్ట్ లీగల్‌సెల్ సర్వీసెస్ అథారిటీ, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినం పురస్కరించుకుని బుధవారం ఓబుల్ కేశవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ, జనగామ సంయుక్తంగా కోమటిరెడ్డి సుశీలమ్మ వృద్ధాశ్రమంలో వైద్య, కంటి పరీక్షల శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కార్యదర్శి డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధులకు ఈ వయసులో తరచూ ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వీటన్నిటికి భయపడకుండా తరచుగా సకాలములో ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని దీనికి మా పూర్తి సహకారం ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కావూరి మల్లిఖార్జున్ రావు పాల్గొని వృద్ధాప్యములో కంటి చూపు మందగిస్తుందని, బి.పి., షుగర్, కీళ్ళ సమస్యలు, కాటరాక్ట్ వంటి సమస్యలు వస్తాయని వీటన్నిటికి భయపడకుండా పరీక్ష చేయించుకుని శస్త్ర చికిత్సలు, కంటి అద్దాలు ప్రభుత్వ సహాయంతో తీసుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే దగ్గరలో ఉన్న ఓబుల్ కేశవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సంప్రదించాలని తెలిపారు. దీనికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డా.రవీందర్ గౌడ్, వృద్ధాశ్రమము ఇంచార్జ్ డి.లక్ష్మణ్, జిల్లా సంక్షేమ అధికారిని ఫ్లోరెన్స్, ఓబుల్ కేశవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.వి.ప్రవీణ్ కుమార్, డా.బి.శ్రీతేజ, డా.మోనిక, అప్తాల్మిక్ ఆఫీసర్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలకు ఎల్.సీ. యాప్ ద్వారా చెక్

**- విద్యుత్‌శాఖ ఎస్ఈ వేణుమాధవ్**

జనగామ టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :




టి.జి.ఎన్. పి.డి.సి.ఎల్. ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ప్రమాదాలకు చెక్ పెట్టాలని ఎల్.సి.(లైన్ క్లియర్) యాప్ ప్రవేశపెట్టిందని విద్యుత్ శాఖ ఎస్.ఈ.వేణు మాధవ్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో టి.జి.ఎన్. పి.డి.సి.ఎల్. ఆధ్వర్యంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలపైశాఖ అధికారులు, సిబ్బందితో అవగాహన సమావేశం నిర్వహించారు. విద్యుత్ ప్రమాదలపై రూపొందించిన యాప్‌ను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన పరిచారు. అనంతరం సిబ్బందితో యాప్ వినియోగించే తీరు అవగాహన పరచడం కాకుండా, సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్.ఈ. మాట్లాడుతూ జిల్లాలో 78సబ్ స్టేషన్‌లు ఉన్నాయన్నారు. ఎల్.సి.యాప్ ద్వారా ప్రతీఒక్కరూ పూర్తిగా అవగాహన పొందాలన్నారు. ఎల్.సి. తీసుకునేటప్పుడు యాప్ పూర్తి స్థాయిలో నింపుతూ, ఫోటోలను అప్ లోడ్ చేయాలన్నారు. సిబ్బంది పేర్లు నమోదు చేయాలన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. అప్పుడే ప్రమాదాలు తగ్గుతాయని, అందుకే విద్యుత్‌శాఖ అధికారులను, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచేందుకు, ప్రమాదాలను నివారించేందుకు ఎల్.సి.యాప్ రూపొందించడం జరిగిందన్నారు. అధికారులు, సిబ్బంది మాత్రమే బాధ్యతతో విద్యుత్ పనులు చేయాలన్నారు. శాఖలో సమిష్టి కృషి తో ఇప్పటికే ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని, సిబ్బంది పనితీరుకు నిదర్శనమన్నారు. ప్రమాదాలు వాటిల్లకుండా ముందస్తు చర్యలలో భాగమే ఈ యాప్ అన్నారు. అలాగే సిబ్బంది పనితీరు మరింతగా పెంచి పారదర్శకత పెంచుతూ సమర్థవంతంగా జవాబుదారితనంతో పనితీరు రాబట్టేందుకు, ప్రమాదాలకు సమూలంగా చెక్ పెట్టేందుకు ఈ యాప్ సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి.ఈ.లు రాంబాబు, లక్ష్మీనారాయణ రెడ్డి విజయ్ కుమార్ ఎంఆర్.టి, టెక్నికల్ డిఈ గణేష్, ఏ.డి.ఈ.లు, ఏ.ఈ.లు, లైన్‌మెన్స్, శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ ఉపకేంద్రాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నర్సంపేట/నల్లబెల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



నియోజక వర్గంలోని గురిజాల, కొండాపూర్, నర్సంపేట పట్టణం ద్వారకపేట మూడు నూతన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుదవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని మూడుగ్రామాలలో 7.5 కోట్లతో నూతన విద్యుత్ ఉపకేంద్రాలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి వాడలో ప్రతి ఒక్కరు కూడా మీటర్‌లు తీసుకొని విద్యుత్ అధికారులకు సహకరించాలని అన్నారు. గిరిజన గ్రామాల్లో మౌళిక సదుపాయాలకు ముఖ్య ప్రాధాన్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. అదే విధంగా గ్రామంలోకి అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషిచేస్తామన్నారు. మార్కెట్ కమిటి చైర్మన్, సీఈ రాజ్‌చౌహాన్, ఎస్ఈ గౌత్‌మరెడ్డి, డీఈలు అర్జి, తిరుపతి, ఏడిఇ నర్సంపేట లక్ష్మణ్, ఎఇలు హరిబాబు, ఆయా మండలాల తహసీల్దార్‌లు ఎంపిడివోలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే బాలబాలికలకు సంపూర్ణ ఆరోగ్యం

నల్లబెల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడి కేంద్రాలలో పౌష్టికాహారం అందుబాటులో ఉంటుందని, ఆ పౌష్టికాహారాన్ని బాలబాలికలు ఎప్పటికప్పుడు తీసుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని అంగన్‌వాడి సూపర్‌వైజర్ అరుణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రాలలో బుదవారం పోషణ అభియాన్ పోషన పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల చిన్నారులకు ఆరోగ్య సూత్రాలపై తల్లులకు అవగాహన కల్పించారు. ప్రతి నెల అంగన్‌వాడి సెంటర్‌లో అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ నేపథ్యంలో అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లచే పోషక అభియాన్ ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల మహిళలు, బాలింతలు, గర్భిణీస్త్రీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలి

**-కట్టెల పొయ్యితో వంట చేస్తు నిరసన**

నర్సంపేట ఏప్రిల్ 9, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కట్టెల పోయ్యితో వంట చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర రూ.50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర 876 నుండి 905 పెగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డిజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటి సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కలకోట అనిల్, ఎండి. ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ల స్వప్న, ఉదయగిరి నాగమణి, నాయకులు జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలోని వెంకటాపూర్, నల్లగుంట, లక్ష్మీదేవిపేట, మల్లయ్యపల్లి, రామంజాపూర్ గ్రామాల్లో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిపిఎం గోవింద్ చౌహాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని, రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం అనుమతించిన ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని, గ్రేడ్"ఏ" రకం వరి ధాన్యానికి క్వింటాకు రూ.2,320, "సి" గ్రేడ్ ధాన్యానికి రూ.2300, సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి లు సమ్మక్క, ఐలయ్య, ఏఈఓ లు, రైతు కమిటీ సభ్యులు, సిఏ లు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.



# కమిటీ ముందు గోడు విన్నవించిన ఎయిర్పోర్ట్ భూ నిర్వాసితులు.

**టెక్స్టైల్ పార్కులో ఉపాధి కల్పించాలని డిమాండ్.**

**మామునూర్ ఎయిర్పోర్ట్ అభ్యంతరాలపై కలెక్టర్ సత్య శారద సమీక్ష.**

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*

వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న కిలా వరంగల్ మండలం గాడి పెళ్లి గుంటూరు పల్లి నక్కల పెళ్లి సంగెం మండలం చింతలపల్లి గ్రామాల రైతులతో బుధవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జిల్లా స్థాయి నెగోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి ౹, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి పాల్గొని ఎయిర్పోర్టు కు సంబంధించి ఖిలా వరంగల్ మండలంలోని నక్కలపల్లి, గుంటూరుపల్లి, గాడేపల్లి, గ్రామాల భూనిర్వాసితులతో జనరల్ అవార్డ్, కన్సర్న్ అవార్డ్ పై చర్చించడం జరిగింది. ఎయిర్పోర్ట్ లో భూములు కోల్పోతున్న రైతులు తమ భూముల్లో పొలం, చెట్లు ఉన్నాయని, గ్రేవ్ ఉందని, అధిక ధర కావాలని, రోడ్ సౌకర్యం కావాలని కమిటీ ముందు విన్నవించుకున్నారు. అదేవిధంగా నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న సంగెం మండలం చింతపల్లి భూనిర్వాసితులతో ఆర్బిట్రేషన్ జరిగింది. భూములు కోల్పోయిన వారు కాకతీయ టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కు కోరారు. ఈ కార్యక్రమంలో, తహశీల్దార్లు నాగేశ్వరరావు, రాజ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# 25 ఏళ్ళలో అనేక పోరాటాలు త్యాగాలు చేసి తెలంగాణ సాధించుకున్నాము

**మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి ఎల్కతుర్తి*

మండల కేంద్రములో ఈనెల 27న జరుగనున్న రజతోత్సవ భారీ బహిరంగ సభ స్థలాన్ని గులాబీ జెండా పార్టీ బీ.ఆర్.ఎస్. పార్టీ 25 సంవత్సరాల భారీ బహిరంగ సభ ఏర్పాట్లను వినోద్ కుమార్ పరిశీలించి అనంతరంమాజీ ప్రణాళిక సంఘం అధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ పాతికేళ్ళ ప్రస్థానంలో ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ రాష్ట్ర సాధనకోసంతెలంగాణ రాష్ట్రం తెస్తామని చెప్పి పోరాటాలు చేసి సాధించుకున్నామని ఈ సంధర్భంగా అన్నారు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ఒప్పించి కొట్లాడి 2001 ఏప్రిల్ 27న టిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా పుట్టి ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభను విజయంత చేయాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.ఈనెల 27న ఎల్కతుర్తి లో జరిగే సభా ప్రాంగణాన్ని మాజీ ఎంపీ వినోద్ కుమార్ పరిశీలించి తెలుసుకొని అక్కడి రైతుల భూమి యాజమానులతో మాట్లాడారు అనంతరం జాతీయ, రాష్ట్ర రహదారుల పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు..ఈ కార్యాక్రమంలో పాల్గొన ఎంఎల్సీ తక్కాలపల్లి రవీందర్ రావు మాజీ ఎమ్మెల్యే లు సతీష్ కుమార్ , పెద్ది సుదర్శన్ రెడ్డి , ఎల్కతుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు....



# నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**టి ఆర్ ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు....**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో బుధవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని ఈ సందర్భంగా అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని. రైతులకు రైతు భరోసా. రెండులక్షల రుణమాఫీ.పసల్ భీమ యోజన పరతులు లేకుండా రైతాంగానికి ఏర్పాటు చెయ్యాలనీ డిమాండ్ చేస్తూ బుధవారం రోజున హన్మకొండ కలెక్టర్ కు మరియుడిఆర్ఓ కు డిమాండ్ తో కూడిన పత్రాన్ని ఇచ్చినట్లు రైతు సంఘం నాయకులు ఊట్కూరి రాములు ఈ సందర్భంగా మీడియాతో వివరించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు తో పాటు రైతు నాయకులు మోతే లింగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు మునిగాల ఐలయ్య తెలంగాణ రాష్ట్ర రై సంఘం ఉపాధ్యక్షుడు నాయకులు ఇంజాల పోచయ్య గడ్డం సుధాకర్, కల్వచర్ల వెంకటేశ్వర్లు గోపు బుచ్చిరెడ్డి నేదునూరి సాంబయ్య మొదలగు రైతులు పాల్గొన్నారు



# మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్ అందజేత

*వరంగల్ క్రైం ఏప్రిల్ 9 ప్రభాతవా*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో హాస్పటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. గత సంవత్సరం సెప్టెంబర్ 13వ తేదీన మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత మంజూరు 7లక్షల89వేల920 రూపాయల చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గ్గూ చేతుల మీదుగా హెడ్ కానిస్టేబుల్ కుమారుడికి అందజేశారు. ప్రస్తుత మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం ఎ. ఓ రామకృష్ణ, సూపరింటెండెంట్ రామాదేవి పాల్గొన్నారు.






# జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కు నీరాజనం పడుతున్న గ్రామస్తులు

**కాంగ్రెస్ నాయకులను కోలాటాలతో గ్రామములోకి ఆహ్వానిస్తున్న ప్రజలు....**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం కొతుల నడుమ. విరణరాయణ పూర్. వల్బాపూర్.తదితర గ్రామాల్లో జరగగా ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య మాట్లాడుతూ బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లే అన్నారు..బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం



విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను మన రాజ్యాంగాన్ని అవమానించే బిజెపి, దాని అనుబంధ సంస్థలు దాడులు చేస్తున్నాయని అన్నారు అంబేద్కర్ నీ గౌరవించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని ర్యాలీ నీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎనిమినేటి కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనా రెడ్డి పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు సంతాజి యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మంద సుమన్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ ఎల్తూరి రత్నాకర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రావణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి మొగిలి పల్లెబోయిన రాజ్ ఎర్రోళ్ల సురేష్ బోయినపల్లి బాపూరావు ఎర్రళ్ల చిరంజీవి మంద మల్లికార్జున్ రాజేష్ పల్లె రాకేష్ గౌడ్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# దిల్ సుక్ నగర్ బాంబు పేలుళ్ల నిందితులకు ఉరే కరెక్ట్....

**జిల్లా అంబేద్కర్ నాయకులు సాతురి .రాజమోళి..**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో అంబేద్కర్ జిల్లా నాయకులు సాతురి రాజమోళి ఈ సందర్భంగా మాట్లాడుతూ2013 ఫిబ్రవరి 21న దిల్ సుక్ నగర్ బస్ స్టాప్ మిర్చి పాయింటు సమీపంలో జంట పేలుళ్ల లో 18 మంది మృతి చెందగా 131 మందికి పై గాయపడిన విషయం తెలిసిన విషయమే దీనిపై ఎన్ ఏ ఐ మూడు సంవత్సరాల పాటు కోర్టు నిందితులకు తివారి జైలుకు పంపగా ప్రస్తుతం కోర్టు ఉరి శిక్ష వేయడం కరెక్టేనా అని ఆయన అన్నారు ఈ పేలుళ్లపై సరూర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టగా తరువాత కేంద్ర హోంశాఖ రంగంలోకి దిగగా ఉగ్రవాది కర్ణాటక చెందిన రియాజ్ బత్కార్ పేలులకు సూత్రధారిగా వ్యవహరించారని వీరు పాకిస్తాన్ తో సంబంధాలు ఉన్నాయని కేంద్రం పేర్కొంది ఉగ్రవాదులు ఇజాల్ సేక్ అనే ఉగ్రవాది చర్లపల్లి జైల్లో ప్రత్యేక బ్యారక్ లో భద్రత మధ్య ఉంచగా మిగతా నలుగురు ఉగ్రవాదులు తివారి జైల్లో ఉన్నట్లు ఈ కేసును నాంపల్లి కోర్టు మూడోళ్లపాటు ఉంచారు తరువాత భద్రత కారణాలవల్ల వీడియో



కాన్ఫరెన్స్ ద్వారా విచారించారు ఈ విచారణ 2016 డిసెంబర్ 13వ తేది ముగియడంతో ఎన్ ఐ ఎ కోర్టు వారికి ఉరిశిక్ష విధించడంతో కోర్టు బయట ఉన్న బాధితులు కోర్టు తీర్పు బాగుందని స్వీట్లు పంచుకొని సంబరాల్లో చేసుకున్నారని అన్నారు ఈ తీర్పు సంతోషకరమైన విషయమని సాతురి రాజమోళి మీడియాకు వివరించారు....

జనగామ వార్త



## రాజ్యాంగాన్ని పరిరక్షించండి

బచ్చన్నపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :



రాజ్యాంగాన్ని పరిరక్షించండి అనికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి పిన్నింది కావ్యరెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి కావ్యరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా, మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డితో కలిసి జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కేసిరెడ్డిపల్లి, బోనకొల్లురు గ్రామాలలో రాజ్యాంగాన్ని పరిరక్షించండి, ప్రజా స్వామ్యాన్ని కాపాడండి అని స్థానిక ప్రజలకు వారి కరపత్రాలు పంచారు, ఈ కార్యక్రమంలో నాయకులు అల్వాల ఎల్లయ్య, జంగిటి విధ్యానాద్, ఎద్దు హరీష్,జిల్లా సందీప్,కొండ హరికృష్ణ, అగయ్యగౌడ్,బందారం క్రాంతి,గాలి కృష్ణ,చిక్కడు మల్లేషం,బోదాసు స్వామి,బాల్నే రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమపథకాలు ప్రజలకు వివరించాలి

నర్మెట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ పిలుపునిచ్చారు. నర్మెట మండల కన్వీనర్ అనిల్ కుమార్ అధ్యక్షతన మండలకేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ కరోణ సమయం నుండి మోడీ సర్కార్ ఉచిత రేషన్ బియ్యం అందిస్తుందని, తెలంగాణ ప్రభుత్వం తామే ఇస్తున్నట్టు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. గత 15ఏళ్లుగా గ్రామపంచాయతీలకు 90శాతం నీరు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నారని. గ్రామంలో సిసిరోడ్లు వేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని, కానీ అన్ని తామే ఇస్తున్నామని తెలంగాణ సర్కార్ చేస్తున్న అసత్య ప్రచారాన్ని కార్యకర్తలు తిప్పి కొట్టాలని, రానున్న బిజెపి ప్రభుత్వమేనని కార్యకర్తలు అదేవిధంగా కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరవని ఆంజనేయులు, మెతుకు సిద్ధులు, అవినాష్, కపిల్, అశ్విని, గంగం బాల్రెడ్డి, గోపాలచారి పాతూర్ నారాయణరెడ్డి, సుధాకర్, సురేష్, లంక శివ, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి పదివేల విరాళం

నర్మెట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:



మాన్సింగ్ తండాలో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి తాజా మాజీ ఎంపీపీ గోవర్ధన్ బుధవారం పదివేల 16రూపాయలు మాజీ సర్పంచ్ పావని జయరాం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయం నిర్మాణానికి దాతలు అధిక సంఖ్యలో ముందుకు రావాలని కోరారు. మంజ శేఖర్, జాటో శంకర్, బిక్కు, భూక్య వెంకటి, మాలోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల ప్రాజెక్టుపనులు త్వరితగతిన పూర్తిచేయాలి

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



యుద్ధప్రాతిపదికన దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ పనులను పూర్తిచేయాలన్నది ప్రభుత్వ ఆలోచన అని, పనులను త్వరితగతిన పూర్తయ్యేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్‌లతో కలిసి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దేవాదుల ఎత్తిపోతల పథకం కింద భూసేకరణ ప్రక్రియ, పెండింగ్ పనుల పురోగతి, సాగు నీటి సరఫరాపై నీటి పారుదలశాఖ అధికారులతో క్షుణ్ణంగా చర్చించి, సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యత కలిగినదని పేర్కొన్నారు. దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పరిధిలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా తగినచర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు ద్వారానే ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సాగుకు నీరు అందుతోందని, యుద్ధప్రాతిపదికన దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. ప్రతి నెల సమీక్షిస్తూ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. మల్లన్నగండి లిఫ్ట్ 1, లిఫ్ట్ 2 పనులను జులై లోగా పూర్తిచేసి, సాగు నీరు అందించాలన్నారు. డిసెంబర్ లోపు అశ్వరావుపల్లి ప్రధాన కుడి కాలువ పనులు పూర్తి కావాలన్నారు. ఆర్ఎస్ ఘనపూర్ నుంచి నవాబ్ పేట ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. అన్ని డిస్ట్రిబ్యూటరీస్‌లలో, మైనర్ కెనాల్స్ లలో గుర్రపుడెక్క, చెత్త చెదారాలను తొలగించాలని, కెనాల్ లను బలపర్చాలని, రెగ్యులేటర్స్, షెటర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఒకప్పుడు ఈ ప్రాంతం తీవ్రమైన కరువు ప్రాంతమని, దేవాదుల ప్రాజెక్టు చేపట్టిన తర్వాతనే సాగుకు, తాగు నీటికి ఇబ్బందులు లేవని వెల్లడించారు. దేవాదులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పెండింగ్ పనులన్నీ వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. నీటి నిర్వహణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్డీసీలు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీఓలు గోపిరాం, వెంకన్న, నీటి పారుదల శాఖ ఎస్ఈలు, ఈఈలు, డీఈలు, ఘనపూర్ నియోజకవర్గ ఏజెన్సీ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీని అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

జనగామ టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :



జనగామ మున్సిపాలిటీని అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. బుధవారం జనగామ మున్సిపాలిటీ ని అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులతో ఆదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం ఉదయం పట్టణంలో పర్యటించి పలు ప్రాంతాలను గుర్తించారు. ఆయా ప్రాంతాలలో చేపట్టబోయే అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో పరిశీలించారు. పట్టణానికి నలువైపుల ఉన్న ప్రాంతాల అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి పెట్టారు. పెరుగుతున్న అవసరాలు, జనాభా కనుగుణంగా జంక్షన్‌లను అభివృద్ధి పరుస్తూ రహదారుల విస్తరణకు చర్యలు తీసుకోనున్నారు. ముందుగా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న బతుకమ్మ కుంట రహదారి సెంటర్‌ను పరిశీలించారు. అదే విధంగా ట్రాఫిక్ కంట్రోల్ రూమ్, బస్టాండ్ నుండి హన్మకొండ వెళ్లే రోడ్, నెహ్రూ పార్క్, రోడ్లు భవనాలు శాఖ అతిధి గృహం, జనగామ పట్టణం నుండి హైదరాబాద్ వెళ్లే రహదారి ప్రాంతాలను సందర్శించి జంక్షన్లను పరిశీలించారు. సదరు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించి ప్రతిపాదనలు అందించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సహాయ ఇంజనీర్ మహిపాల్ పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



పేదల కడుపు నింపేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టడం విప్లవాత్మక నిర్ణయమని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఘన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్యలు ఘనపూర్ నియోజకవర్గంలోని ఎస్సీ కాలనీలో గల సన్నబియ్యం లబ్ధిదారులు తాటికొండ యాదమ్మ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలోనే మొదటిసారిగా పేదలు కడుపునిండా అన్నం తినాలనే ఒక మంచి ఆలోచనతో ఎక్కడా లేని విధంగా ఆహార భద్రత కార్డు ఉన్న ప్రతీఒక్కరికీ నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఇదొక విప్లవాత్మకమైన నిర్ణయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ఈ పథకంపై రూ.13,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇంతకుముందు సన్నబియ్యం తినాలని ఉన్నప్పటికీ, ఆర్థిక స్థితిగతుల మూలంగా ఎందరో పేదలు దొడ్డు బియ్యం తింటున్నారని, అలాంటి వారికోసం ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేసి, పేదల ఆశలను నెరవేరు స్తోందని వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హతగల ప్రతి పేదవాడికి నాణ్యతగల ఆహారాన్ని అందించడంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. జిల్లాలోని 335రేషన్ దుకాణాల ద్వారా 1,61,264అన్ని రేషన్ కార్డుల లబ్ధిదారులకు 3,151 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని, ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్డీఓ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంటలకు మద్దతు ధర రుణవిముక్తి చట్టంపై ఐక్య ఉద్యమాలను ఉధృతం

## -ఢిల్లీ తరహా ఉద్యమాలను అన్ని రాష్ట్రాల్లో చేపట్టాలి

## -మే 20న దేశవ్యాప్త గ్రామీణ సమ్మె

*నర్సంపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



రైతుల పంటల మద్దతు ధర రుణవిముక్తి చట్టంపై రాజకీయాలకతీతంగా ఐక్య ఉద్యమాలను డిల్లీ సరిహద్దు ఉద్యమ తరహాలో అన్ని రాష్ట్రాల్లో ఉధృతం చేయాలని ఏఐకేఎఫ్, జెకెఎస్ ఉమ్మడి జాతీయ సమావేశాల్లో నిర్ణయించినట్లు ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. అఖిల భారత రైతు సమాఖ్య, జమ్మూరి కిసాన్ సభ ఉమ్మడి జాతీయ సమావేశాలు పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ పట్టణంలో గత రెండు రోజుల పాటు జరిగాయి. ఈ సందర్భంగా కొలనూరు ప్రాంతంలో ఏర్పాటు చేసిన రైతు ఉద్యమ ముఖ్య కార్యకర్తల సభలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ పాలకుల పెట్టుబడుదారుల కార్పొరేట్ శక్తుల దోపిడి విధానాల మూలంగా పంటల ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండించిన పంటలకు కనీస మద్దతు ధర రాక దేశానికి అన్నం పెట్టే రైతన్నలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నూటికి 70 శాతం వ్యవసాయ ఆధారిత దేశంగా ఉన్న పాలకవర్గాలు మాత్రం దేశీయ వ్యవసాయానికి రైతంగానికి కనీస ప్రాధాన్యత ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. పైగా రైతు వ్యతిరేక చట్టాలను రూపొందించి రైతులను దివాలా తీయించి వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నదని ఈ క్రమంలో మార్కెట్ వ్యవస్థను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుక నూతన మార్కెటింగ్ విధానాన్ని రూపొందించారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయం లాభసాటిగా మారాలంటే ఉత్పత్తి ఖర్చులు తగ్గించి ఉచిత ఉపకరణాలు అందించి పంటలకు కనీస మద్దతు ధర రుణ విముక్తి చట్టాలను చేపట్టే విధంగా చట్టాలను తేవాలయని, రైతు వ్యతిరేక చట్టాలను, విధానాలను అణిచివేత పద్ధతులను మానుకొని రైతంగా ఉద్యమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ క్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త గ్రామీణ సమ్మె బందు పిలుపును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు వరికుప్పల వెంకన్న, తుకారంనాయక్‌లతో పాటు 15 రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు.




# కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

*దుగ్గొండి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని పాఠశాల ప్రిన్సిపాల్ అక్కపెల్లి సాంబశివుడు అన్నారు. మండలంలోని తిమ్మంపేట ఆదర్శవిద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు 26మందికి తెలంగాణ గురుకుల సెట్‌లో సీట్లు సాధించారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివితే అనుకున్న గమ్యం నెరవేరుతుందన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దండు కర్ణాకర్, దండు రాజు, మచ్చిక రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రం ఆవిష్కరణ

*నర్సంపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



ధర్మసమాజ్ పార్టీ నర్సంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మా భూమి రథయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసీ ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో మా భూమి రథయాత్రను ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున ఆదిలాబాద్‌లో జరుగబోయే సభకు నర్సంపేట మండలం నుండి బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు విద్యార్థి సంఘాలు నాయకులు అందరు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నర్సంపేట మండల కన్వీనర్ సంగాల శివకృష్ణ, నర్సంపేట బాధ్యులు సింగాపురం యశ్వంత్, బీసీ, ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ మోటూరు రవి, రమేష్, మహేందర్, దూడల సాంబయ్య, కొండపాకల కృష్ణ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు.

# ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే దొంతి ప్రత్యేక పూజలు

*నెక్కొండ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

మండలంలోని దీక్షకుంట్ల గ్రామంలో మాదిగ కులస్తులు ఏర్పాటు చేసిన ఎల్లమ్మతల్లి విగ్రహాన్ని విగ్రహ దాత నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి విగ్రహ ప్రతిష్టలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కెవి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, దీక్షకుంట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేర్గు కుమారస్వామి, పులి నవీన్, రాంబాబు, చీర కిరణ్, విగ్రహ ప్రతిష్ట సభ్యులు మనుబోతుల యాకాంబ్రం, మనుబోతుల రాజు, విజయ్, నరేష్, గూడెల్లి రాంబాబు, మైదం అశోక్, సౌరబ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఇండ్లు నిర్మిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

## -అమీనాబాద్‌లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

*చెన్నారావుపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



పేద ప్రజలకు ఇల్లు నిర్మిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో లబ్ధిదారుల నివాస స్థలాల వద్ద బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూ చేశారు. ముందుగా గ్రామస్తులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇళ్లకు ముగ్గుపోసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో రెండు పర్యాయాలు అర్హులైన వారందరికి ఇల్లు మంజూరి చేశామన్నారు. అలాంటిది బిఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్ల మంజూరికి మంగళం పాడిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ఇల్లు మంజూరి చేస్తున్నామన్నారు. ఇవేకాకుండా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెడుతూ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, రామానంద్, మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీవాణి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి వీరారెడ్డి, మాజీ సర్పంచ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, స్వామినాయక్, సంపత్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు హరీష్, మార్కెట్ డైరెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

*దుగ్గొండి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని అంగన్‌వాడి సూపర్‌వైజర్ జయరాణి అన్నారు. మండల కేంద్రం అంగన్‌వాడి కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అన్నప్రసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి ఆహారం తీసుకోవాలన్నారు. బాలింతలకు గర్భిణీస్త్రీలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సిహెచ్‌వో సలోమి, ఏఎన్‌ఎం కత్తి సరస్వతి, అంగన్‌వాడి టీచర్స్ శ్రీదేవి, చంద్రకళ, భాగ్య, రేణుక, ఆశాలు, సరళ తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంఘాల నేతలను అవమానపర్చిన వరంగల్ జిల్లా సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి

*నర్సంపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీలో నర్సంపేట డివిజన్‌లోని దళిత సంఘాల నేతలను వరంగల్ జిల్లా సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి అవమానపరిచారని ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో నర్సంపేట చరిత్రలో మొదటి పేజి నర్సంపేట గడ్డది, చిన్న రాష్ట్రాల స్ఫూర్తిదాత బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా వారి విగ్రహ నీడలో రెండు సంవత్సరాల 35 రోజులు తెలంగాణ రిలే నిరాహార దీక్ష చేపట్టిన ఘనత దళిత నేతలది. దీక్షలతో పాటు ప్రతిఘటన పోరాటాలు అరెస్టులు రాస్తారోకోలు, ధర్నాలు రాస్తారోకోలు, రోడ్ల దిగ్బంధం, బందులు చేస్తూ 2009 నుండి తెలంగాణ రాష్ట్రం సిద్దించేంతవరకు పోరాడిన దళిత నేతలను ఈ నెలలో జరుగుతున్న బాబు జగ్జీవన్‌రామ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటిలో వారిని గుర్తించుకోవడం, దళిత నాయకులను అవమానపరచడం నర్సంపేట దళజత నేతలకు ఎలాంటి సమాచారం లేకుండా జయంతి ఉత్సవాల కమిటి వేయడం సరికాదన్నారు. నర్సంపేట ప్రాంత దళిత నేతల అంటరాని వారిగా చేసినందుకు వరంగల్ జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి ఉత్సవ కమిటీ రద్దుచేశారన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

*నర్సంపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని నర్సంపేట రూరల్ మండల పార్టీ డిమాండ్ చేసింది. బుధవారం నర్సంపేట రూరల్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులకు చాలా పంట నష్టం జరిగిందని వెంటనే ప్రభుత్వం, అధికారుల ద్వారా పంట నష్టం అంచనా వేసి పరిహారం రైతులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే ప్రజలందరినీ చేరదీసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మంచిక నర్సయ్య, మోతె పద్మనాభరెడ్డి, మోటూరి రవి, కొడారి రవి, కట్ల సుదర్శన్‌రెడ్డి, తాళ్లపెల్లి రాంప్రసాద్, బీరం మాధవరెడ్డి, వళ్లల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## జయశంకర్ భూపాల పల్లి జిల్లా జేఏసీ



*భూపాలపల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త*

ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 15 లక్షల ఉద్యోగుల సంబంధించి, 257 ఉద్యోగ సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల ,కార్మికుల పెన్షనర్స్ యొక్క రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న తీర్మానాల నిర్ణయం మేరకు 33 జిల్లాలలో ప్రజాప్రతినిధులందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన 57 పెండింగ్ లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించేలా వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు బుధవారం 57 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చి సత్వరమే సమస్యలను పరిష్కరించేలా ముఖ్యమంత్రి తో చర్చించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. గతంలో జేఏసీ రాష్ట్రస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి మార్చి నెలాఖరు తర్వాత అన్ని ఆర్థికపరమైన, ఆర్థికేతర అంశాలను పరిష్కరిస్తా అని హామీ ఇచ్చిన నేపథ్యంలో తక్షణమే సమస్యలను పరిష్కారం చేయాలని కోరడం జరిగింది. సమస్యల పోరాటమే నేపథ్యంగా ఏర్పాటైన ఈ జెఎసి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో సదస్సులను ఏర్పాటు చేయడం జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను తెలియజేయడంతో పాటు రాష్ట్రస్థాయిలో ఉద్యోగులతో సదస్సును ఏర్పాటు చేసి ఇక చివరిగా రాష్ట్రస్థాయిలో మహాధర్నా కు కార్యాచరణ ప్రకటించారు. ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి, మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్ర జేఏసీ పిలుపునిచ్చిన నేపథ్యంలో భాగంగా బుధవారం భూపాలపల్లి నూతన జేఏసీ చైర్మన్ గా ఎన్నికైన బూరుగు రవి ,సెక్రెటరీ జనరల్ శైలజ, అడిషనల్ సెక్రెటరీ జనరల్ రేగురి సుబాకర్ రెడ్డి , దశరథ్ లతో పాటు నూతనంగా ఎన్నికైన జేఏసీ కార్యవర్గ సభ్యులు పాల్గొని సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరడం జరిగింది.

# తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

*భూపాలపల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల ,కార్మిక మరియు పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ స్టీరింగ్ కమిటీ సమావేశం బుధవారం టీఎన్జీవో అధ్యక్షులు అధ్యక్షులు బూరుగు రవి అధ్యక్షతన టీఎన్జీవో భవన్లో సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని 257 ఉద్యోగ సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ,ఉపాధ్యాయుల ,కార్మికుల మరియు పెన్షనర్స్ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు బుధవారం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన జేఏసీ చైర్మన్ గా బూరుగు రవి కుమార్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సెక్రటరీ జనరల్ శ్రీమతి శైలజ (బీసీ అభివృద్ధి అధికారి) ,అడిషనల్ సెక్రటరీ జనరల్ గా రేగూరి సుభాకర్ రెడ్డిని (పీఆర్టీయూ), కో చైర్మన్ నక్క తిరుపతి, మార్క రామ్మోహన్ గౌడ్ (రెవిన్యూ) డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా , దశరథ రామారావు, సందాని , భార్గవ్ , ప్రవీణ్, కో చైర్మన్లుగా శంకరయ్య, సేవా నాయక్ ,రఘువీర్ ,కిరణ్ కుమార్, తిరుపతి ,రామచంద్రయ్య,



నరసింహస్వామి ,కుమారస్వామి, సందీప్, వైస్ చైర్మన్ లు గా నాగరాజు మధుసూదన్, శ్రీనివాస్, ఫైనాన్స్ సెక్రటరీగా అలివేలు, సెక్రటరీగా సునీల్, వైస్ సెక్రటరీగా శ్యాంసుందర్, సెక్రెటరీలుగా రేణుక, రమణారెడ్డి, రవీందర్, శంకర్, సునీత , శ్రీదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం నూతన చైర్మన్ బూరుగు రవి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ సంఘాల 13న్నర లక్షల ఉద్యోగుల ప్రాతినిధ్య కొరకు ఏర్పాటైన జెఎసి రాబోయే రోజుల్లో రాష్ట్ర జేఏసీ ఏ కార్యాచరణకు పిలుపునిచ్చిన తూచ తప్పకుండా జిల్లాలో ఉన్నటువంటి అన్ని జేఏసీ భాగస్వామ్య సంఘాలను, నాయకులను కలుపుకొని పెద్ద ఎత్తున జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ అమలు చేయడానికి మీరంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.. సెక్రటరీ జనరల్ శైలజ మాట్లాడుతూ ఉద్యోగులకు హక్కుగా రావలసిన అన్ని రకాల పెండింగ్ బిల్లులు తక్షణమే ప్రభుత్వం మంజూరు చేసే విధంగా జెఎసి పక్షాన పోరాడుతామని తెలిపారు. అడిషనల్ సెక్రటరీ జనరల్ రేగురి సుభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 13న్నర లక్షల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న 257 సంఘాలను కలుపుకొని రాష్ట్రంలో ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ఐదు పెండింగ్ డిఏలు రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావలసినటువంటి 51!! ఫిట్మెంట్ తో పాటు 57 సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి కూడా చేసి భాగస్వామ్య సంఘాలు సిద్ధమై ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నాయకులు జేఏసీ భాగస్వామ్య పక్షాలు అందరూ జేఏసీ ఐక్యత కొరకు పనిచేయాలని ప్రతిజ్ఞ చేసి నూతనంగా ఎన్నికైన జేఏసీ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు..

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*రఘునాథపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన క్రియాశీల సభ్యుల సమావేశానికి ముఖ్యఅతిథిలుగా హాజరై మాట్లాడుతూ ఈనెల 10,11,12 తేదీల్లో గావ్/ బస్తీ చలో అభియాన్లో భాగంగా క్రియాశీల సభ్యులు గ్రామాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా కరోనా సమయం నుండి ఇప్పటివరకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తుందని, ఈ పథకం అమలు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతీసంవత్సరము 10 లక్షల కోట్ల రూపాయలు అందిస్తుందని, కానీ తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం మేమే ఇస్తున్నామని తప్పుడు ప్రచారం



చేసుకుంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా ఎంపిటిసిలుగా, వార్డు మెంబర్లుగా గెలిపిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మంద వెంకటేశం యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సల్ల వాసుదేవ రెడ్డి, సీనియర్ నాయకులు కల్పగూరి ప్రభాకర్, వల్లాల ఉపేందర్, వల్లపు తిరుమల్ ప్రసాద్, లెక్కల దామోదర్ రెడ్డి, మల్కపురం శ్రీకాంత్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యావర రాజు, బిజెవైఎం జిల్లా కార్యదర్శి బోల్ల అఖిల్, మండల అధ్యక్షులు, చెవ్వ రాజు, చందర్ నాయక్, యాకూబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

## కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

*భూపాలపల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల సమ్మిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల వివరిస్తున్న తీరుకు నిరసనగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ల కార్యాలయం ముందు ధర్నా చేపటం జరిగిందన్నారు. పంటకు గిట్టుబాటు ధర, రైతు రుణమాఫీ, రైతుబంధు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద మధ్య తరగతి రైతుల సంక్షేమం కోసం పాటుపడకుండా నిత్యవసర ధరలు పెంచడం సరికాదన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు గుంటి చంద్రమోళి, పెంట రవి, రాజయ్య,రాజేందర్, నబి, కుడుదుల వెంకటేష్, జోసఫ్, ముత్తయ్య, అఫ్జల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి కారోబార్ కుమార్ మృతి

*చిట్యాల ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*



మండల కేంద్ర శివారు మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టుకు ఢీకొన. కారోబార్ కుమార్ మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. గ్రామస్తులు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నవాబుపేటకు చెందిన జిల్లెల్ల కుమార్(42) కైలాపురం గ్రామపంచాయతీ కారోబార్ పనిచేస్తున్నారు. కాగా తన అవసరాల నిమిత్తం చిట్యాలకు ద్విచక్ర వాహనంపై వచ్చి నవాపేటకు తిరిగి వెళుతున్న క్రమంలో మండల కేంద్రం గ్యాస్ గోదాం సమీపంలోని మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి తాటి చెట్టుకు ఢీకొని పొలంలోని దూసుకెళ్లి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులున్నారు. సంఘటన స్థలాన్ని చిట్యాల ఎస్సై జి శ్రావణ్ కుమార్ పరిశీలించి, మృతదేహాన్ని చిట్యాల సామాజిక హాస్పిటల్ పోస్టుమార్టం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# హనుమాన్ భక్తులకు అన్నప్రసాద వితరణ

*రఘునాథపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*



హనుమాన్ భక్తులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని మహాదేవ స్వామి ఆలయంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ భక్తులు జై శ్రీరామ్ నినాదాలతో మహాదేవి స్వామి ఆలయం మార్మోగింది. అనంతరం ఆలయంలో 41 రోజులపాటు నియమ నిష్ఠలతో దీక్ష చేసిన భక్తులకు పూజారి శ్రీనివాసు శర్మ ఇరుముడి కట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు రాంబాబు, వై.కుమార్ గౌడ్, సాములు కొన్ని సతీష్ కుమార్, ముసిపట్ల విజయ్, కోళ్ల సాయికుమార్, కోళ్ల సందీప్, కోళ్ల సూర్య తేజ, విజయ్, సృజన్, అనిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈదురుగాలులతో విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలి

**-విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్**

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్9,ప్రభాతవార్త: ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వర్షాల సమయంలో తడిచిన స్థంభాలను, విద్యుత్ ఉపకరణాలను తాకరాదన్నారు. బట్టలు ఆరవేసే జి.ఐ దండెం వైర్లను తాకరాదని, ప్రజలు ప్లాస్టిక్ దండెలాను ఉపయోగించాలన్నారు. విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెలాకు, రేకులకు తగులకుండా జాగ్రత్త వహించాలన్నారు. ముఖ్యంగా రైతులు వ్యవసాయ అవసరాల నిమిత్తం వ్యవసాయ పంపుసెట్లను వినియోగించే సమయంలో కరెంటు మోటార్లు, ఫుట్‌బాల్‌లు, సర్వీసు వైర్లను తాకరాదన్నారు. పంపుసెట్లకు,



స్టార్టర్‌లకు ఎర్తించేయాలన్నారు. రైతులు, వినియోగదారులు స్వయంగా సొంత కరెంట్ పనులను చేసుకోకూడదని అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్‌తో పనులు చేసుకోవాలని సూచించారు. పశువులను మేతకు తీసుకెళ్లిన సమయంలో పశువులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, స్థంభాల వద్దకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. ఇంటి వైరింగ్‌కు సరైన ఎర్తింగ్ చేయాలని, నాణ్యమైన ప్లగ్గులు, సెల్‌ఫోన్ చార్జర్‌లను ఉపయోగించాలన్నారు. గృహ, వ్యవసాయ పనుల్లో అతుకులు లేని సర్వీస్ వైర్లను మాత్రమే ఉపయోగించాలన్నారు. సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టి తడిచేతులతో తాకి అనేకమంది మరణిస్తున్నారని చార్జింగ్ బంద్ చేసి మాట్లాడాలన్నారు. కరెంట్‌షాక్‌కు గురైన వ్యక్తిని నేరుగా తాకకుండా కర్ర, ప్లాస్టిక్ వస్తువులను దూరంగా జరుపాలన్నారు. నాణ్యమైన విద్యుత్ పరికరాలు, ఐఎస్ఐ మార్క్ గల వాటిని వాడాలన్నారు. గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్రస్థాయి విద్యుత్ సిబ్బంది లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్, సబ్‌ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్‌లను సంప్రదించి వారి సేవలను పొందాలన్నారు. విద్యుత్ అంతరాయానికి సంబందించిన సమస్యలు ఉంటే ప్రజలు టోల్‌ఫ్రీ నెంబర్ 1912కు పిర్యాదు చేయాలన్నారు.

## మహబూబాబాద్ వార్త

### స్ఫూర్తి కుటుంబం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్9,ప్రభాతవార్త:



స్ఫూర్తి కుటుంబం తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిపో మేనేజర్ శివప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నిదానాల్లోకెల్లా నీటిదానం గొప్పదన్నారు. చలివేంద్రం పెట్టడం నిస్వార్థ సేవ అని, మనిషిగా మన బాధ్యతను గుర్తుచేస్తుందన్నారు. ఈ చలివేంద్రంలో శుభ్రతకు, పవిత్రతకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ చలివేంద్రాల్లో బయట పనివారితో కాకుండా ఆశ్రమ వాలంటీర్లతో నీటిని అతిధులకు అందజేస్తారన్నారు. బాటసారులు, ప్రయాణికులు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జోనల్ ఇంచార్జ్ కొంపెల్లి వెంకటేష్, స్ఫూర్తి కుటుంబ సభ్యులు శ్యామ్ సుందర్, శ్రీనివాసరావు, రాజేశ్వర్‌రావు, వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**-ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

మరిపెడ,ఏప్రిల్9,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం వడ్డీలేని రుణాలను మహిళా గ్రూపులకు అందిస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటిలోని ఆడిటోరియంలో రూ.36.65కోట్లు వడ్డీలేని రుణాల చెక్కులను మహిళా గ్రూపులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా సబ్బండ వర్గాల మహిళలు సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ఎన్నికల హామిలతో పాటు ప్రజలకు హామిలు ఇవ్వని పథకాలను సైతం అమలు చేస్తున్నామన్నారు. అర్హులందరికి వచ్చే నెలలో తెల్లరేషన్‌కార్డులు అందజేస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారని మండిపడ్డారు. ప్రభుత్వ ఖజానాలో నిధులు లేకపోయినా సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామిలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎపిఎం రాములు, మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, అంబరీష, తాజుద్దిన్, రాంలాల్, ఐలమల్లు, అఫ్జల్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపరిహారాన్ని అందించాలి

బయ్యారం,ఏప్రిల్9,ప్రభాతవార్త:




గత మూడు రోజులుగా అకాల వర్షాలు, భారీ ఈదురు గాలుతో జిల్లాలో అనేక చోట్ల వరి, మొక్కజోన్న, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర కోశాధికారి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని బాలాజిపేట గ్రామంలో నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతియోటా అతివృష్టి, అనావృష్టి చీడపీడల వలన రైతాంగం పంటలను నష్టపోతున్నారని రబీ పంట ద్వారా అయినా కొంత జీవనోపాది కలుగుతుందని ఆశించినా ఈ అకాల వర్షాలు వారికి తీవ్ర నష్టాన్ని మిగుల్చుతున్నాయి. మిర్చి తడవడం వలన ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న మిర్చిరేటు ఇంకా పడిపోయే భారీగా నష్టం వటిల్లుతుందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా రైతంగం పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలో అకాల వర్షాలు, ఈదురు గాలులతో పంట చేతికందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతే దేశానికి వెన్నుముక అని చెప్పుకునే ప్రభుత్వాలు వారిని ఆదుకోవడంలో మాత్రం పూర్తిగా విఫలమైయ్యారన్నారు. తక్షణమే పంటలను సర్వే నిర్వహించి నష్టపరిహారాన్ని రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోకల వెంకన్న, రామచంద్ర మురళి, లింగమల్లు, ఐలయ్య, బిక్షం, మల్లేశం, పెద్దవెంకన్న, వీరభద్రం, ఎర్రయ్య, సీతయ్య, కొత్త సీత తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ఢీకొని జర్నలిస్టుకు తీవ్ర గాయాలు

మరిపెడ,ఏప్రిల్9,ప్రభాతవార్త:



అతివేగంగా బైక్‌పై వచ్చి స్కూటిని ఢీకొనడంతో సీనియర్ జర్నలిస్టు జిన్నా లచ్చయ్యకు తీవ్ర గయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన జిన్నా లచ్చయ్య నవ తెలంగాణ న్యూస్ పేపర్ల కొరకు స్కూటిపై మరిపెడ బంగ్లాకు వచ్చి వెళ్తున్న క్రమంలో ఎస్.బి.ఐ బ్యాంకు ముందు బైక్‌పై అతివేగంగా వచ్చి స్కూటిని ఢీకొనడంతో తీవ్ర గాయాలైయ్యాయి. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. స్కూటి ముందుబాగం నుజ్జునుజ్జు అయింది. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు మరిపెడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# గ్యాస్,పెట్రోల్ ధరల పెంపుపై సిపియం నిరసన

కురవి,ఏప్రిల్9,ప్రభాతవార్త:

భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలపై గ్యాస్, పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచడంపై సిపియం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండలకంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు గంధసిరి శ్రీనివాస్ మాట్లాడుతూ సామాన్యులకు అందుబాటులో గ్యాస్, పెట్రోల్ తీసుకొస్తామని ఇప్పుడు పెంచుతూ సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కట్ల కృష్ణయ్య, బానోత్ దేవ, మాలు, సిరియా, నారాయణ, రవిచంద్ర, వెంకన్న, భీమా, హన్మంతు, బాబు, మురళి, గణి తదితరులు పాల్గొన్నారు.




# మాజీ సర్పంచ్ కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

కురవి,ఏప్రిల్9,ప్రభాతవార్త:



మండలంలోని కాకులబోడు తండాకు చెందిన మాజీ సర్పంచ్ కిషన్‌నాయక్ ఆత్మహత్య చేసుకోగా బుధవారం మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆమె వెంట నాయకులు మాన్యుప్యాట్ని, నరహరిగౌడ్, శ్రీను, నెహ్రునాయక్, కిషోర్‌వర్మ, నాగయ్య, భద్రు, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నెహ్రునాయక్, భద్రు, ఏలేందర్ తదితరులు ఉన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు.. వ్యక్తి మృతి

బయ్యారం,ఏప్రిల్9,ప్రభాతవార్త:



ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం మండలంలోని నామలపాడు సమీపంలో చోటుచేసుకుంది. బయ్యారం ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం సారపాక నుండి గూడూరు వెళ్తున్న సొక్కం నాగేశ్వర్‌రావు (43)తన ద్విచక్ర వాహనంపై భార్య సునిత, కొడుకు ప్రజ్వల్‌ను తీసుకొని వస్తున్న క్రమంలో నామలపాడు సమీపంలో మహబూబాబాద్ నుండి ఇల్లందు వైపు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ నాగేశ్వర్‌రావు మృతిచెందాడు. అతని బార్య, కుమారుడు గాయాలపాలై చికిత్స పొందుతున్నారు. మృతుని మామ చిన్నరామయ్య పిర్యాదు మేరకు కారు డ్రైవర్ కారెపల్లికి చెందిన గుగ్గిళ్ల రామయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

# కొనుగోలు కేంద్రంలోని ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలి

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

*తొర్రూరు,ఏప్రిల్,09,ప్రభాతవార్త,*



రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని మద్ధతు దర పొందాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని వెలికట్ట గ్రామంలో పిఎసిఎస ఆధ్వర్యంలో ఏర్పాటే చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సంర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు,టార్పెరిన్లు అందుబాటులో ఉంచాలని,రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్ధతు ధరను పొందాలని తెలిపారు.ధాన్యం క్వింటాలుకు ప్రభుత్వ మద్ధతు ధర రూ.2,320 సాధారణ రకానికి రూ.2300 అందిస్తుందని తెలిపారు.రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని,వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు.రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతుల దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.సన్నబియ్యం పథకం చరిత్రలో నిలిచిపోయిందన్నారు.త్వరలో సొంత ఇంటి కల నెరవేరుతుందని అన్నారు.వెలికట్ట అభివృద్ధికి పూర్తిస్థాలయిలో కషి చేస్తామన్నారు. దోనబండ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు .రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్లు పాపిరెడ్డి,టీకు నాకయక్, వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,మహిళ మండల నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్,కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,కిషోర్ రెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి,పెదగిన సోమయ్య, చాపల బాపురెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,జలకం శ్రీనివాస్,చెవిటి సదాకర్, సురేందర్ రెడ్డి,ధరావత్ సోమన్న, తూనం శ్రావణ్ కుమార్, యాకూబ్‌రెడ్డి,గౌతం రెడ్డి,జాటోత్ రవి నాయక్, స్థానిక నాయకులు వెంకట సాయిలు, బిక్షపతి కుమార్,బందు వెంకన్న ,రాంలాల్, యాకూబ్,రమేష్ నాయక్ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## గీత కార్మికులకు రక్షణ కవచం ఇవ్వాలి

*చిన్నగూడూరు,ఏప్రిల్9,ప్రభాతవార్త*



కల్లుగీత కార్మికుల ప్రమాధ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రక్షణ కవచాన్ని ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రోజురోజుకు వృత్తి ప్రమాదాలు పెరుగుతున్నాయని రక్షణ కవచాలు ఉంటే ఇలాంటి ప్రమాదాలు జరిగేవి కావన్నారు. ఇటీవల ఖమ్మం జిల్లాలోని రావినూతన గ్రామంలో గోవింద్ అనే గీత కార్మికుడు రక్షణ కవచం వాడడం వలన చెట్టుపై నుండి కింద పడ్డా ఎటువంటి ప్రమాదం జరుగలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా రక్షణ కవచం పంపిణీని ప్రారంభించి 9నెలలు గడుస్తున్నా పంపిణి నత్తనడకన సాగుతుందని, ఇప్పటి వరకు 18వేల వరకు మాత్రమే ఇచ్చారని ఇంకా 2లక్షల మందికి పైగా ఇవ్వాల్సి ఉందన్నారు. రాష్ట్రప్రభుత్వం తక్షణమే గీత కార్మికులకు రక్షణ కవచం పంపిణీ చేయాలని లేనియెడల జరిగే ప్రమాధాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మికులకు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో 'పోషన్ పఖ్వాడ'

*నెల్లికుదురు,ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన 'పోషన్ పఖ్వాడ' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని విధిగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టాలని ఏసిడిపిఓ విజయలక్ష్మి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ.... అంగన్‌వాడీ పోషన్ పఖ్వాడ అంటే అర్ధం పోషక ఆహార లోపంతో బాదపడ్తున్న పిల్లలను గుర్తించి చికిత్స చేయడానికి నిర్వహించే కార్యక్రమమే ఈ అంగన్‌వాడీ 'పోషన్ పఖ్వాడ' కార్యక్రమం అన్నారు.ఈ కార్యక్రమాన్ని పోషణ్ అభియాన్‌లో బాగంగా నిర్వహిస్తారన్నారు.భారత ప్రధాన మంత్రి 2018లో మార్చి 8న రాజస్దాన్‌లో ప్రారంభించారని,కౌమార దశలో ఉన్న బాలికలు, గర్భిణిలు,పాలిచ్చే తల్లులు 0..6 వయస్నున్న పిల్లల పోషకాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం,పిల్లలో పోషక ఆహారలోపం,రక్త హీనత,తక్కువ బరువుతో జన్మించడం వంటి లోపాలను గుర్తించి పరిష్కరించడానికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ సూఫర్‌వైజర్ నాగమణి,నెల్లికుదురు అంగన్‌వాడీ టీచర్లు ఎం విజయ,ఐ పద్మ,కె పద్మ,ఎం పద్మ,టి జ్యోతి,ఎ మాదవి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

*చిన్నగూడూరు,ఏప్రిల్9,ప్రభాతవార్త*

మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని మండల సేవాలాల్ సేన అధ్యక్షులు బాదావత్ సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో యాసంగిలో రైతులు పండించిన పంటను తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. రైతులకు రైతుభరోసా అందజేయాలన్నారు.

## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*తొర్రూరు,ఏప్రిల్ 09,ప్రభాతవార్త,*

అంగన్వాడి సేవలను గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఎసిడిపిఓ ఇందిరమ్మ అన్నారు.మండలంలోని ఖానాపురం గ్రామంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు,గర్భిణీలు,పిల్లలకు పౌష్టికరమైన ఆహారం అంగనావ్డఈల ద్దారా అందించడం జరుగుందని అన్నారు. అంగన్వాడి సెంటర్లలోనే పౌష్టిక ఆహారం అందుతాయన్నారు .ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గౌసియా,అంగన్వాడి టీచర్,గర్భిణాలు,బాలింతలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకం పై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమావేశం

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 9*



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఈ డి ఎస్ సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసరావు సమావేశం బుధవారం నిర్వహించారు ఇట్టి సమావేశంలో రాజీవ్ యువ వికాస పథకం గురించి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల నుంచి దరఖాస్తు ఫారాలు ఏప్రిల్ 14 వ తారీకు లోపు వరకు తీసుకోవాలని ఆదేశించారు మరియు పథకం అమలు కొరకు ఇచ్చిన టైం షెడ్యూల్ ని ఫాలో కావాల్సిందిగా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి ఎంపీడీవో హరి ప్రసాద్, ఐకెపి ఎపిఎం రాజీవ్ పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ స్కాలర్షిప్ రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

*జనగామ టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*



పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్, రియంబర్స్మెంట్‌ను విడుదల చేయాలని విద్యార్థి జేఏసీ కన్వీనర్ పిట్టల సురేష్ డిమాండ్‌చేశారు. బుధవారం టీజీవిపి, విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, రియంబర్స్మెంట్‌ని వెంటనే విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఒకప్పుడు జనగామ విద్యాహబ్ ఉండేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని గతంలో 15జూనియర్ కళాశాలలు 10డిగ్రీ కళాశాలలు ఉండేవని ప్రస్తుతం ఒకేషనల్ కాకుండా ఒక జూనియర్ కళాశాల ఆరు డిగ్రీ కళాశాలలకే పరిమితం అయిందని, ప్రస్తుత అకాడమిక్ ఇయర్ ముగిసిన తర్వాత ఉన్న డిగ్రీ కళాశాలలో సగం క్లోజ్ అయ్యే పరిస్థితి ఉందని, దీనికి పూర్తి కారణం స్కాలర్షిప్, రియాబర్స్మెంట్ రాకపోవడమేనని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి స్కాలర్షిప్, రియంబర్స్మెంట్లను విడుదల చేయాలని లేనియెడల ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్. పట్టణ అధ్యక్షులు వెంపటి అజయ్, ఈశ్వర్ సాయి, అర్జున్, స్వప్న, కవిత, విమల, కమల, సుమలత, హర్షిని, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీతో బలోపేతం చేయాలి

*చిన్నగూడూరు,ఏప్రిల్9,ప్రభాతవార్త*



మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని బిజెపి పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ అన్నారు. బుధవారం మండలపార్టీ అధ్యక్షుడు వేణు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో మాచర్ల నవీన్, గంధసిరి మధు, శివయ్య, దశరథం సతీష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

*తొర్రూరు,ఏప్రిల్ 09,ప్రభాతవార్త,*




బాలవికాస అనుబంధ సంస్థ అయిన జనవికాస ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చలివేంద్రం ధాత,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట అశోక్ మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారులకు ధాహార్తిని తీర్చడానికి చాలివేంద్రాలు పెట్టించడం జరిగిందని అన్నారు.బాలవికాస సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంచాయతి సెక్రటరీ దేవేందర్,బాలవికాస మెయిన్ కోఆర్డినేటర్ ఎం.రమ,కారోబార్ బుచ్చిలింగం,ల్లపు రాఘవులు, సుధాకర్, రమేష్,రాము,బాలవికాస మహిళలు ,రేష్మ, సరిత,రమ్య,యమున,అర్చన,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మక్కజొన్న పంట దగ్ధం పరిశీలించిన ఎమ్మెల్యే

*గూడూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

విద్యుత్ తీగ తెగిపడి సంభవించిన అగ్ని ప్రమాదంలో నాలుగెకరాల మక్కజొన్న పంట దగ్ధమైన సంఘటన మండలంలోని పూర్వ రాంసింగ్‌తండా శివారు నల్లబోడతండాలో జరిగింది. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ తండాకు చేరుకొని దగ్ధమైన మక్కజొన్న పంటను పరిశీలించి రైతును పరామర్శించారు. ఈ సంఘటన ద్వారా సంబంధిత రైతుకు రూ.1.50 లక్షల నష్టం వాటిల్లిందని తండావాసులు ఆవేదన వ్యక్తం చేసారు. సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని నల్లబోడుతండాకు చెందిన బాదావత్ నందానాయక్ తన నాలుగెకరాల్లో సాగు చేసిన మక్కజొన్న ఇటీవలే తెంపి కంకులు కుప్పలు పోసాడు. కాగా బుధవారం తెల్లవారే సరికే చేనులోని మక్కజొన్న చొప్పతో పాటు కంకుల కుప్పలు కూడా పూర్తిగా దగ్ధమైపోయాయి. కాలిపోయి ఉన్న కంకుల కుప్పలను చూసిన నంద లబోదిబోమంటు విలపించాడు. చేను సమీపంలోనే విద్యుత్ లైన్‌కు చెందిన తీగ ఒకటి తెగిపడి ఉన్నట్లు గుర్తించాడు. రెండు రోజులుగా ప్రతి సాయంత్రం గాలిదుమారం సంభవిస్తున్న క్రమంలో విద్యుత్ తీగ తెగిపడడంతో చేనుకు నిప్పంటుకొని మక్కజొన్న కంకులు కూడా దగ్ధమైనట్లు నిర్ధారణకొచ్చారు. కాగా ఈ అగ్నిప్రమాద విశయం తెలుసుకున్న మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ బుధవారం మధ్యాహ్నం తండాకు చేరుకొని భాధిత రైతు నందాను పరామర్శించారు. దగ్ధమైన మక్కజొన్న కంకులను పరిశీలించి విచారం వ్యక్తం చేసారు. విద్యుత్‌శాఖ వారితో మాట్లాడి నష్టపరిహారం అందేలా ప్రయత్నిస్తామన్నారు. వేసవిలో అగ్నిప్రమాదల పట్ల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలు కూడా జరగకుండా చూసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్లె వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మంగీలాల్, గ్రామశాఖ అధ్యక్షుడు బోడ భోజి తదితరులు పాల్గొన్నారు.





## వర్షానికి దెబ్బతిన్న పంటలు
### పరిశీలించిన అధికారులు
### మామిడి రైతుకు తీవ్ర నష్టం

*గూడూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



ఈనెల 7, 8 తేదీల్లో వరసగా వీచిన గాలదుమారం, కురిసి వర్షానికి మండలంలోని పలు చోట్ల వరి, మక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లి ంది. అయితే అధృష్టవశాత్తు వడగళ్ల వాన కురియకపోవడంతో భారీ నష్టం తప్పిపోయిందని వ్యవసాయాధికారులు అంటున్నారు. మొదటి రోజు పంటలపై అంతగా ప్రభావం చూపకపోగా ఇళ్ల పైకప్పులు లేచిపోవడం, విద్యుత్ స్థంభాలు విరిగిపోవడం జరిగింది. రెండవరోజు మంగళవారం రాత్రి గాలిదుమారంతో పాటు వర్షం కురియడంతో గూడూరు, సీతానాగారం, కోబల్‌తండా, పొనుగోడు, బొద్దుగొండ, మట్టేవాడ, బొల్లెపెల్లి గ్రామాలో వరి, మక్కజొన్న పంటలు నేలకొరిగాయి. మామిడితోటల్లో పెద్ద మొత్తంలో మామిడికాయలు నేలరాలిపోయాయి. కాగా పంట నష్టాలను ప్రాథమికంగా అంచనా వేసేందుకు వ్యవసాయాధికారుల బృందం బుధవారం క్షేత్ర సందర్శన చేపట్టింది. మండలంలోని ఈ గ్రామాల్లో మొత్తం 135 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, అయితే 33 శాతంకు మించి నష్టం జరగలేదని,



దానికంటే ఎక్కువ జరిగితేనే పంట నష్టం సర్వే చేయడం జరుగుతుందని వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్ తెలిపారు. మర్రిమిట్ట శివారు దస్రుతండాలో, గోవిందాపురం గ్రామంలో మామిడి తోటల్లో కాయలు రాలిపడిపోవడంతో సంబంధిత భాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం రాత్రి కురిసిన వర్షం 2.2 సెం.మీ.గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా పంట నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు.

## మాజీ వైస్‌ఎంపిపికి మాతృ వియోగం
### పరామర్శించిన మాజీ ఎంపి కవిత

*గూడూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

మండలంలోని గాజులగట్టు గ్రామానికి చెందిన తాజా మాజీ వైస్‌ఎంపిపి ఆరె వీరన్న మాతృ వియోగానికి గురయ్యారు. అతని తల్లి మల్లికాంబ బుధవారం ఉదయం మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత గాజులగట్టు గ్రామానికి వెళ్లి ఆరె వీరన్నను ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లికాంబ పార్థీవదేహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఆమె వెంట బిఆర్ఎస్‌పార్టీ నాయకులు బీరవెల్లి వేణుగోపాల్‌రెడ్డి, జలగం సంపత్‌రావు, కటార్‌సింగ్ తదితరులు ఉన్నారు.



## నిరాశ్రయులకు నగదు పంపిణి

*కేసముద్రం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

మండలంలోని పిక్లాతండాల శివారు బోడగుట్టతండా ఆవాసంలో ఇళ్లు కూలి నిరాశ్రయులైన రెండు కుటుంబాల వారికి అక్కడి పాఠశాల ఉపాధ్యాయులు బియ్యం, నగదు సాయంగా అందజేసారు. గాలి దుమారంతో రేకుల ఇళ్లు కూలిపోయి గుగులోతు కల్పన, బానోతు సురేష్ కుటుంబాల వారు నిరాశ్రయులు కాగా ఒక్కో కుటుంబానికి 25 కిలోల చొప్పున బియ్యం, నగదు అందజేసారు. ఉపాధ్యాయుడు డివి రమణ తల్లి ప్రమీల జ్ఞాపకార్థం, మరో ఉపాధ్యాయుడు గనె యాదగిరి తాత్కాలిక అవసరాల కోసం వాటిని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నీల, కారోబార్ నరేష్ పాల్గొన్నారు.






## మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ అవమానించిన వారిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.
### ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎంఆర్పిఎస్ జిల్లా ఇన్చార్జ్, మహనీయుల ఉత్సవాల కమిటీ వరంగల్ జిల్లా చైర్మన్ బిర్రు మహేందర్ మాదిగ

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే భారతీయ జనతా పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ను శ్రీరామనవమి వేడుకల్లో స్థానికుడు మాజీ సర్పంచ్ మాజీ ఎమ్మెల్యే అని చూడకుండా అగౌరవపరిచిన దేవాలయ, శ్రీరామనవమి వేడుకల నిర్వాహకులపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ మహనీయుల ఉత్సవాల కమిటీ వరంగల్ జిల్లా మహేందర్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలో అంబేద్కర్ విగ్రహం కూడలిలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మొదలగు ప్రజా సంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈనెల 6న శ్రీరామ నవమి రోజున వర్ధన్నపేట స్థానికులు మాజీ శాసనసభ్యులు, బిజెపి పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ని ఘోరంగా అవమానించిన నిర్వాహకుల పైన తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారి పైన తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ శాసనసభ్యుడు ప్రస్తుత ఎస్సి సెల్ రాష్ట్ర అధ్యక్షునికే ఘోరమైన అవమానం జరిగితే, సామాన్యమైన దళిత హిందువుల పరిస్థితి ఏంటో మాకు అర్థం అవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవాల జయంతి కమిటీని ఏకగ్రీవం**

వర్ధన్నపేట మండల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవాల కమిటీని కుల సంఘాలను నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా నియమించుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ వరంగల్ జిల్లా మహనీయుల



ఉత్సవాల కమిటీ చైర్మన్ బిర్రు మహేందర్ మాదిగ తెలిపారు.

చైర్మన్: మండలంలోని బండవతపురం గ్రామానికి చెందిన మరిపట్ల అంజయ్య మాదిగ వైస్ చైర్మన్లు: వర్ధన్నపేట పట్టణానికి చెందిన తుమ్మల కుమార్ ఎర్ర సంతోష్ మాదిగ అలాగే అంబేద్కర్ నగర్ కు చెందిన, జనగాం చంద్రమోళి, కట్రాల, కడారిగూడెం గ్రామాలకు చెందిన ముత్యాల మల్లేష్ మాదిగ తూల అనిల్ చెన్న రాజ నల్లబెల్లి గ్రామానికి చెందిన బిర్రు బిక్షపతి మాదిగ తుమ్మల పెద్ద కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎన్ఎస్ చాడ కరుణాకర్ గోలి సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా నాయకులు అయిత ఏకాంతంమునిగల రాములు తుమ్మల కుమార్ మాదిసినపెల్లి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట మండల అధికార ప్రతినిధి ముత్యాల సులేందర్ చింత రాజు చింత మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అపార నష్టం

**-చేతికొచ్చిన పంట నేలపాలు**

**-గాలిదుమారానికి నేల రాలిన పండ్లు**

**-దుఖసాగరంలో రైతన్నలు**

*మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్9,ప్రభాతవార్త:*

గత రెండు రోజుల క్రింత కురిసిన అకాల వర్షంతో పాటు జిల్లా వ్యాప్తంగా వీచిన గాలిదుమారానికి వరి ధాన్యంతో పాటు పండ్లతోటలు నేలరాలి రైతన్నలు తీవ్ర నష్టల పాలైయ్యారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట తీరా నోటికాడికి వచ్చాక ఇటీవల కురిసిన రాళ్ల వర్షంతో పండ్లతోటలో పండ్లన్ని నేలరాలాయి. దీంతో రైతన్నలు ఏం చేయాలో తోచక దుఖసాగరంలో మునిగిపోయారు. జిల్లావ్యాప్తంగా వరి,మొక్కజోన్న పంటతో పాటు మామిడి, సపోట, జామ తదితర పండ్ల తోటల్లో పూర్తిగా కాసిన పండ్లన్ని నెలమట్టం అయ్యాయి. పంట పండించడానికి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంట సాగుచేయడం జరిగిందని తీరా చేతికందే సమయంలో ఈదురుగాలులతో కూడిన రాళ్లవర్షం రావడంతో పంటమొత్తం నెలమట్టం అయింది. అదేవిధంగా జిల్లాలోని పలు





గ్రామాల్లో ఐకెపి సెంటర్లలో పంట విక్రయానికి తీసుకరాగా కురిసిన అకాల వర్షానికి పంట మొత్తం తడిసి ముద్దైందని రైతులు కన్నీటి పర్యాంతం అవుతున్నారు.

**-మామిడి కౌలురైతు: మిట్టగడుపుల ఎల్లయ్య**

ఈ యెడాది ప్రారంభంలో అప్పులు తెచ్చి పంట పెట్టుబడి పెట్టి పంట పూత దశలో అనేక రకాల మందులు పిచికారి చేయడం జరిగిందన్నారు. పంటను కాపాడుకోవడానికి అనేక రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చిందని తీరా పంట మొత్తం కోత దశకు వచ్చే సమయంలో ఇలాంటి అకాల వర్షాలకు మామిడికాయ, సపోట, జామ మొత్తం నేలరాలిందని నేలరాలిన పంటను ఏరి కుప్పగా పోసి ఆవేదన వ్యక్తం చేశారు. గత 30ఏళ్లుగా పండ్లతోటలను సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నామని ప్రతిసారి పంట చేతికొచ్చే సమయానికి ఇలాంటి విపత్తులతో నష్టాల పాలు అవుతున్నామని తెచ్చిన అప్పులకు వడ్డీలు కూడా కట్టలేకపోతున్నామని, మా గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని వాపోయాడు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందేలా చూడాలని వేడుకుంటున్నారు.

**-ఉద్యానవన, పట్టుపరిశ్రమ అధికారి:మరియన్న**

ఇటీవల కురిసిన అకాల వర్షానికి పంటనష్టం జరిగిందని ఎక్కువగా కొన్ని ప్రాంతాల్లో మామిడితోటలో కాయలు నేలరాలాయని పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు రావడం బాధాకరం అన్నారు. పంట నష్టాన్ని అంచానా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు.

## ఘనంగా ఎన్ఎస్‌యూఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*నర్సంపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



నేడు నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఎన్ఎస్‌యూఐ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్ ఆధ్వర్యంలో 55వ ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు జయ్యారపు అఖిల్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్దులకు, రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్‌కుమార్, నల్లబెల్లి అధ్యక్షులు మంద శివ, బిట్స్ కళాశాల అధ్యక్షులు ఇమ్మడి రంజిత్‌కుమార్, బిట్టు, వెంకటేష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...:**ఎన్ఎస్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో ఎన్ఎస్‌యుఐ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షుడు బేతి భరత్ ఆధ్వర్యంలో బుదవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీకి అనుసంధానమైన ఎన్ఎస్‌యుఐ విద్యార్థి విభాగం అనేక విద్యార్థుల సమస్యలను పరిష్కరించిన ఘనత ఉందని వారు గుర్తు చేశారు. యువతకు బాసటగా నిలిచిన ఏకైక యువత యూనియన్ ఎన్ఎస్‌యుఐ అని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, నాయకులు జెట్టి రాంమూర్తి, ద్యాగల కృష్ణ, బత్తిని మహేష్, శివ, కోటి, సురేష్, పవన్, చోటు, రాజసాహెబ్ పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాల్లో డ్రోన్‌ల సేవలు ఉపయోగపడతాయి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

మారుమూల ప్రాంతాల్లో అంగన్ వాడి సిబ్బంది సేవలకు, రైతులకు ఉపయోగపడే డ్రోన్లు, వైద్య సేవల పరికరాలు జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఈసీఐఎల్ కంపెనీ సిఎస్ఆర్ నిధులు నుండి 20 ఎలక్ట్రానిక్ స్కూటీలు, 12 డ్రోన్ల పంపిణీ చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్ వాడి సూపర్ వైజర్లు మారుమూల గ్రామాల్లో.సేవలు అందించడానికి, వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం, వైద్య సేవలు సిటీ స్కాన్, ఇతర పరికరాలు ఈసిఐఎల్ సి ఎస్ ఆర్ నిధులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మారుమూలు ప్రాంతాలకు అంగన్వాడి సూపర్ వైజర్లు వెళ్ళడానికి రవాణా సౌకర్యాలు లేవని ఎలక్ట్రానిక్ స్కూటీలు కుగ్రామానికి సైతం సులువుగా వెళ్ళడానికి ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ రోజుల్లో వ్యవసాయ పనులకు కూలీలు కొరత ఉందని, ఈ ఆధునిక సాంకేతికత డ్రోన్ల వినియోగం రైతులకు చాలా ఉపయోగమని అన్నారు. రసాయన మందులు పిచికారీ సమయంలో ప్రజలు ప్రాణాలకు అపాయం ఏర్పడుతుందని, డ్రోన్ల వినియోగం ద్వారా ప్రాణాలకు ఎలాంటి అపాయం ఏర్పడదని, సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. అలాగే జిల్లా ప్రధాన ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలకు సిటీ స్కాన్ ఇతర పరికరాలు ఇవ్వనున్నారని తెలిపారు. రానున్న నెల రోజుల్లో వైద్య పరికరాలు ఏర్పాటు జరుగుతుందిని తెలిపారు. ఈసిఐఎల్ సి అండ్ ఎండి అనురాగ్ కుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ స్కూటీ లు, డ్రోన్లు, వైద్య పరికరాలు మొత్తం 4 కోట్ల సి ఎస్ ఆర్ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. స్కూటీలు, డ్రోన్లు వినియోగం వల్ల అంగన్వాడీ సేవలకు, రైతులకు ఉపయోగకరమని అన్నారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్ర, సీపీఓ బాబు రావు, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వ్యవసాయ అధికారి వీరు నాయక్, ఆసుపత్రి పర్య వేక్షకులు డా నవీన్ కుమార్, ఈసిఐఎల్ హెచ్ ఆర్ ఈడీ మురళీధర్, సీఎంఓ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.



## పోషణా పక్షం కార్యక్రమం విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రతీఅంగన్వాడీ కేంద్రంలో చేపట్టే పోషణ్ అభియాన్ కింద పోషణా పక్షం-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు.బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మహిళలు, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా అధ్యక్షతన ఐసీడీఎస్ సూపర్వైజర్‌లు, సీడీపీఓలకు పోషణ్ అభియాన్ పోషణా పక్షం-2025 కార్యకమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నుంచి 22 వరకు ఈ పోషణ్ అభియాన్ పోషణా పక్షం 2025 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోషణా పక్షం ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. 8 నుంచి 22 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దీనిపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, గ్రామ, మండల స్థాయిలో సంబంధిత శాఖల సమన్వయంతో సమావేశాలు నిర్వహించాలని, ఇందులో భాగంగా అంగన్వాడీ



చిన్నారుల బరువు, ఎత్తు కొలతలను పరిశీలించి, రోజూ వారీగా నివేదికను అందించాలని, గర్భిణీ స్త్రీల బరువులు తీయడం, తక్కువ బరువు ఉన్న పిల్లలను ఆర్బీఎస్కె బృందాలు గుర్తించాలని, తల్లిపాల విశిష్టత, రక్తహీనత, పిల్లలకు ఇచ్చే వ్యాక్సిన్ లపై సమావేశంలో చర్చించి, అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే ప్రతి అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు చేతుల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అవగాహన కల్పించాలని, ప్రతి రోజూ పూర్తి నివేదికను సమర్పించాలని సూచించారు. ఆశాలు, ఏఎన్ఎంలు సామ్, మామ్ కింద ఉన్న చిన్నారుల ఇళ్లను సందర్శించి, పిల్లల తల్లిదండ్రులకు తాగునీరు, చేతుల శుభ్రత, పారిశుద్ధం, న్యూట్రిషన్ పై అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనత పై మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యలక్ష్మీ కింద బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని, ఈ అంశాల మేరకు వ్యాయామం, పోషణ జాతర, పండ్లు, కూరగాయల దినోత్సవం, ర్యాలీ చేపట్టాలని, విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, అందుకు తగ్గట్లు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, పిల్లల, మహిళా సంరక్షణపై అవగాహన కల్పించాలన్నారు. సెక్టార్ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమాన్ని వైద్య, విద్యా, ఆర్బీఎస్కెలు, పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి సమన్వయంతో పని చేసి, ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని తెలిపారు.అనంతరం పోషణ్ అభియాన్ పోషణా పక్షం 2025 గోడ పత్రికలను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అదే విధంగా పోషణపై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, డీపీఓ రామారావు నాయక్, డీఎస్సీడీఓ విక్రమ్, డీఎంహెచ్ఓ మల్లిఖార్జున్ రావు, డీఈఓ రమేష్, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీదేవి, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి, సిడిపిఓలు రమాదేవి, సత్యవాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది, మిషన్ శక్తి జిల్లా కోఆర్డినేటర్ శారద, సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకపై దశ నిర్దేశం

*నర్సంపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి నర్సంపేట టౌన్ ఇంచార్జి జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ బిజెపి ఆవిర్భావ కార్యక్రమాలపై సమావేశం ఏర్పాటు చేశారు. భారతీయ జనతా పార్టీ ఒక సిద్దాంతం కలిగినటువంటి పార్టీ కార్యకర్తలుగా ఉండడం గర్వకారణం అని భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే పార్టీ బలోపేతం చెందుతని, పార్టీ బూత్ స్థాయిలో



మరింత బలోపేతం చేయాలని రానున్న ఎన్నికల్లో నర్సంపేట మున్సిపాలిటీ మీద భారతీయ జనతా పార్టీ కాషాయం జెండా ఎగరవేయాలని ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్దుడై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యువమోర్చా మాజీ కన్వీనర్ జూలూరి మనీష్‌గౌడ్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కొంకిసా విగ్నేష్‌గౌడ్, నర్సంపేట పట్టణ మహిళా మోర్చా అద్యక్షురాలు మార్త సంధ్యారాణి, నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు ఠాకూర్ విజయ్‌సింగ్, నూనె రంజిత్, కందికొండ శ్రీనివాస్, కాసుల నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాల పట్టివేత

*తరిగొప్పుల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత మత్తు పదార్థాలను ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ జి. శ్రీదేవి హెచ్చరించారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం తనిఖీలు నిర్వహిస్తుండగా తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన తెరాల నరసింహులు కిరాణా దుకాణంలో సుమారు 13వేల రూపాయల విలువగల నిషేధిత అంబర్ గుట్కా ప్యాకెట్లు పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. తరిగొప్పుల పరిసర గ్రామాలలో మత్తు పదార్థాలను విక్రయిస్తున్నారని, తెలిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

## పోతుల రాములు ఆర్థిక సహాయం

*బచ్చన్నపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన గద్ద బాలమణి కుటుంబానికి ఆర్థిక సహాయంగా పోతుల రాములు యాదవ్ రూ.5వేలు అందజేయడం జరిగింది. వీరి వెంట బుడిగే రామచంద్ర, కోక్కలకొండబాబు నర్సింగ, ఎల్లేష్, దత్తరపు లాజర్, శ్రీపతి అనిల్ కుమార్, మామిడి ఐలయ్య, సంగమల్ల మల్లేశ్, నీల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11న దిశ సమావేశం

**- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత**

*జనగామ టౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*

ఈనెల 11వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో దిశ (జిల్లా అభివృద్ధి సహకార మానిటరింగ్ కమిటీ) సమావేశమును వరంగల్ పార్లమెంట్ సభ్యుల ఆమోదంతో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించబడుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సంబంధిత గౌరవ ప్రజాప్రతినిధులు సంబంధిత జిల్లా అధికారులు హాజరుకావాలని ఆమె ప్రకటన ద్వారా కోరారు.

## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*చెన్నారావుపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం మండల నాయకులు జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు మండలంలో అకాల భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలను ధాన్యాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంటాలు వేసేందుకు సిద్ధంగా ఉంచిన ధాన్యం ఇలా వర్షానికి కొట్టుకుపోయిం దన్నారు. ఇవేకాకుండా వరిపంటలు సైతం నెలకొరిగాయన్నారు. అలాగే మామిడితోటలు దెబ్బతిని రైతన్నలు తీవ్రంగా నష్టపోయారన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి తక్షణమే దెబ్బతిన్న పంటలను సర్వే చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, రాజు, స్వరూప, లక్ష్మి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## రైతులను దెబ్బతీసిన అకాల భారీ వర్షం

*చెన్నారావుపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



పంటలను నమ్ముకొని జీవించే రైతన్నలను మరోసారి ప్రకృతి దెబ్బతీసింది. దీంతో మండలంలో రైతన్నలు అయ్యో దేవుడా ఎంత కష్టం వచ్చిందంటూ తలలు పట్టుకున్నారు. మంగళవారం రాత్రి ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలికి తోడు వర్షం రావడంతో జనాలు రాత్రి అల్లాడి పోయారు. ప్రస్తుతం మండలంలో వరి, మొక్కజొన్న పంటలు చేతికందే దశకు చేరుకున్నారు. ఇప్పటికే మొక్కజొన్న పంట కోసం ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెట్టారు. మరికొద్దిరోజుల్లో ధాన్యం అమ్మాల్సి ఉండేది. అలాంటిది రాత్రిపూట భారీ వర్షం విరుచుకుపడింది. ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడ్డారు. అటు చీకటి ఇటు వర్షంలో ఏం చేయాలో అర్థంకాక పలు గ్రామాల్లో ధాన్యం వరద ముంపుకు గురైంది. అలాగే వరిపంట గొలుసు విడిచి గింజ అయ్యే సమయంలో వర్షానికి నెలకొరిగింది. ఇక మామిడి తోటలు సైతం దెబ్బతిని కాయలన్ని నేలరాలాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని వారు వాపోతున్నారు. అలాగే జల్లి, అమీనాబాద్, ఎల్లాయిగూడెం, ఖాదర్‌పేట, చెన్నారావుపేట, అక్కల్‌చెడ, ముగ్గుంపురం తదితర గ్రామాల్లో ప్రధాన రహదారుల్లో విద్యుత్ స్తంభాలపై చెట్లు నెలకొరిగాయి. దీంతో రాత్రి పూట విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడ్డారు. అమీనాబాద్, పత్తినాయక్‌తండా గ్రామాల్లో కొన్ని ఇండ్లు పూర్తిగా, మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. దీనిపై ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

## గ్రామాల్లో నీటి సమస్యలు లేకుండా చూసుకోవాలి

*దుగ్గొండి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



వేసవి కాలంలో గ్రామాల్లో నీటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఎంపిడిఓ లెక్కల అరుంధతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా నీటి సమస్య ఉంటే బావులను ఆద్దెకు తీసుకొని గ్రామ ప్రజలకు నీరు అందేవిధంగా సిబ్బంది చేయాలన్నారు. ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజ్ అయితే వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు. చేతిపంపులు బోరింగులు రిపేర్లు ఉంటే మరమ్మత్తులు చేయించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కూలీల సంఖ్యను పెంచే విధంగా చేయాలన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించే విధంగా చేయాలన్నారు. పారిశుద్ధ్య పనులపై సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంటి నల్లపన్నులు వందశాతం అయ్యేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతి కార్యదర్శులు కొండాయిల్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, పైనాల రాజు, అనందకుమార్, వంశీ, కుమార్, సతీష్‌కుమార్, దిలీప్‌కుమార్, రాజశేఖర్, పులిరఘుపతి, రజిని, స్పందన, స్రవంతి ఎస్‌కే.యాస్మిన్, వాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

*దుగ్గొండి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరి చేయడంతో ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రశాంతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లలిత అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మజూరి చేసి ఆర్టీసి బస్సుకు 30 లక్షలు మంజూరి చేసిన సందర్భంగా మహిళా సంఘాలు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి మహిళా సంఘంలో సభ్యత్వం పొంది వడ్డీలేని రుణాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రజిత, వీఏల సంఘం మండల అధ్యక్షులు నరిగె బాబు, సీఏలు సుజాత, మాధవి, అశోక్, సంధ్య, సీసీలు పద్మ, సంధ్యారాణి, వీవో అధ్యక్షులు సుమలత, మధురబాయి తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన డిసిసి అధికార ప్రతినిధి

*ఖానాపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



మండలంలోని పంట పొలాలను వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి నియోజకవర్గ కన్వీనర్ మాజీ ఎంపిపి తక్కళ్లపల్లి రవీందర్‌రావు బుధవారం పరిశీలించారు. మండలంలోని అయోధ్యనగర్, అశోక్‌నగర్ గ్రామాలలో జాల్‌బందం, సంగెం శివార్లలో రాత్రి కురిసిన వడగళ్ల వాన రాళ్ళ వర్షం వరి పొలాలు, మొక్కజొన్నకు తీవ్రమైన నష్టం జరిగింది. స్థానిక పార్టీ నాయకుల ద్వారా సమాచారాన్ని అందుకొని వేకువ జామునే వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి నియోజకవర్గ కన్వీనర్, మాజీ ఎంపిపి తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఆధ్వర్యంలో పార్టీ బృందం రైతుల పంట పొలాలను పరిశీలించిన సందర్భంలో రైతులు కన్నీటితో విలపించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నోటికందే దశలో వడగండ్ల పాలవడం మాకు అపార నష్టం కలిగిందని మీరే మాకు దిక్కు అంటూ బాధాప్త హృదయంతో వేడుకున్న వారిని ఓదార్చి వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి పంట నష్ట పరిహారం అందించడం కోసం స్థానిక శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి దృష్టికి, రైతుల సమక్షంలో ఫోను ద్వారా సమాచారం అందించి తక్షణం వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి అంచనాలు రూపొందించి తీసుకెళ్లి తగిన నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్‌నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లి శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న, మాజీ వార్డు మెంబర్ పొనుగోటి ప్రవీణ్‌రావు, పార్టీ ఉపాధ్యక్షులు ముసుకు మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఇరుకు ప్రభాకర్‌రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కూస మునీందర్, బొంపెల్లి అనిల్, జాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి ఘటనలో పలువురికి గాయాలు

*చెన్నారావుపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*






భార్య భర్తల పంచాయతి విషయంలో జరిగిన దాడిలో పలువురికి గాయాలైన సంఘటన మండలంలో బుధవారం నెలకొంది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాపునగర్ గ్రామానికి చెందిన కొర్ర రవి, కుమార్తె జమునను నెక్కొండ మండలం చర్లతండాలోని బానోతు రాజుకు ఇచ్చి వివాహం జరిపించారు. కొద్ది రోజులు కాపురం సాఫీగా జరుగగా అదనపు కట్నం కోసం వేదించే వారన్నారు. దీంతో సూరిపల్లి గ్రామ సమీపంలో పెద్దమనుషులు పంచాయతీ చేశారన్నారు. ఈ క్రమంలో భర్త రాజు, మామ, చిన్నమామ, అత్తగారి బంధువులు దాడిచేయగా జమున ఆమె పెద్దనాన శంకర్‌లకు గాయాలయ్యియి. వెంటనే వీరిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా తన భర్త నుండి వారి కుటుంబ సభ్యుల నుండి ప్రాణహాని ఉందని బాదితురాలు జమున పోలీసులకు ఫిర్యాదు చేసిందన్నారు. బాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె భర్త రాజు మరికొందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*చెన్నారావుపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్‌కాలనిలో బాధిత కుటుంబానికి స్థానికులు అండగా నిలిచారు. గత పది రోజుల క్రితం కాలనికి చెందిన సాంబయ్య ప్రమాదవశాత్తు మృతిచెందాడు. ఈ మేరకు కాలనివాసులు ఐక్యతను చాటుకొని అండగా నిలిచారు. తమవంతు సహాయంగా వారి కుటుంబానికి రూపాయలు పదివేల ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గొడిశాల ప్రభాకర్, గాదె అశోక్, పోతుల రవీందర్, మంచాల సాంబరాజు, పోతుల శేఖర్, బక్క సదయ్య, రూపిక వెంకన్న, గాదె వెంకటేశ్వర్లు, మంచాల రఘు, మంచాల రజినికాంత్, దాసరి రాజు తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ప్రతి రోజూ 307 రూపాయలు వచ్చేలా చూడాలి

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు

*పరకాల ఏప్రిల్ 9 (ప్రభాత వార్త)*

ఉపాధి హామీ కూలీలకు ప్రతి రోజూ 307 రూపాయలు వచ్చేలా చూడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు తెలిపారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పరకాల మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో యంపీడీఓ మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి తేదీ నుండి నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయినందున జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనికి వచ్చే విధంగా చూడాలని వారికి ప్రతి రోజూ 307 రూపాయలు వచ్చేలా పని చేపించాలని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లు పని ప్రదేశంలో మస్టర్ ప్రకారం యన్.యం.యం.యస్ యాప్ ద్వారా అటెండెన్స్ నమోదు చేస్తున్నారా లేదా అని వారంలో ఒకరోజు తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. టెక్నికల్ అసిస్టెంట్లు పని ప్రారంభం రోజు వెళ్లి కొలతలు చూపించి చివరి రోజు జరిగిన మొత్తం పనికి సంబంధించిన కొలతలు తీసుకుని అదే రోజు రికార్డు చేసి మండల కంప్యూటర్ సెంటర్ లో అప్పగించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ కన్సల్టెంట్ కొలతలు చేసిన పనకి తగ్గట్టుగా చేశారా లేదా స్క్రూటినీ చేయాలని ఏపీఓ ప్రతి రోజూ ఏదో ఒక పని ప్రదేశాన్ని తనఖీ చేయాలని సూచించారు. కంప్యూటర్ ఆపరేటర్లు రోజు అందిన యంబీలు ఆదే రోజు చెల్లింపులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఇందిర, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### ప్రజల్లో అవగాహన పెంచడం కోసమే పాదయా

### బ్రిజెపి అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలి

*పరకాల ఏప్రిల్ 9 (ప్రభాత వార్త)*

దేశంలో శాంతి, సౌభాగ్యం, సమానత్వం విలువలు పెంపొందించి తద్వారా రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన పెంచడం కోసమే సంవిధాన్ పాదయాత్ర చేస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జి బుద్దె పెద్దన్న తెలిపారు. బుధవారం పరకాల పట్టణంలోని 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దార్న వేణుగోపాల్ ఆధ్వర్యంలో పరకాల పట్టణ అధ్యక్షుడు కోయ్యడ శ్రీనివాస్ ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి జై బాపు జై భీమ్ జై సంవిధాన్



కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. మహాత్మా గాంధీ చూపిన శాంతి అహింస మార్గాలను విస్మరించిందని తెలిపారు. దేశ సమగ్రతను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ నినాదంతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, చందుపట్ల రాఘవ రెడ్డి, చిన్నల గొనాద్, ఒంటెరు రామ్మూర్తి, పోరండ్ల వేణు, దుబాసి వెంక ట స్వామి, పసుల రమేష్, గడ్డం శివ, ఒంటెరు శ్రవణ్, మంద నాగరా జు, ఎల్దండి సురేష్, సిలువేరు చిరంజీవి, బండారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భూమి ఉన్న..... నిరుపేదలు వాళ్ళు

### అందులో డబుల్ బెడ్ రూం నిర్మించివ్వాలి

### వృద్ధాప్య పింఛన్ నిరుద్యోగ భృతివ్వాలి

### ప్రభుత్వానికి అర్హుల మొర

*(పరకాల ప్రభాతవార్త)*

చాలామంది భూమి ఉన్న నిరుపేదలు ఇల్లు కట్టుకోలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. తమ నివాస యోగ్యమైన భూమిలో ప్రభుత్వమే డబుల్ బెడ్ రూం లాంటి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఎందుకంటే భవన నిర్మాణ కార్మికులు రూ.5 లక్షల్లో రెండు పడకల ఇంటి నిర్మాణం సాధ్యం కాదని మరో రూ. లక్షన్నర అదనంగా సమకూర్చుకోవాలని సూచిస్తున్నారు. లేకుంటే ఇంటి నిర్మాణం పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని చెబుతున్నారు. ఇల్లు కట్టుకోవడానికి స్థలం లేని వారికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూం అందిస్తామనడం గమనార్హం. దీనిని భవన నిర్మాణ కార్మికులు కూడా మంచి నిర్ణయం అని పేర్కొంటున్నారు. అలాంటిది నివాస స్థలం ఉన్నవారికి రెండు పడకల ఇల్లు నిర్మించి ఇవ్వడానికి అభ్యంతరాలు ఏమంటాయని అంటున్నారు లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పర్యవేక్షి స్తూ కళ్ళ ముందే ఇంటి నిర్మాణం చేసుకున్నంత ఆనందాన్ని చవిచూడగలుగుతారని పలువురు అభిప్రాయపడుతున్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల కట్టుకున్నవారికి బిల్లులు అందివ్వకుండానే బీఆర్ఎస్ ప్రభుత్వం హౌజింగ్ బోర్డు శాఖనే నిర్మూలించడం గమనార్హం. ప్రస్తుతం కూడా అలాంటి పరిస్థితియే ఎదురు కానున్నదనే అనుమానంతో లబ్ధిదారులు సతమతమవుతున్నారు. నేతల మాటలు తడి ఇసుకని రాసిన రాతలే అని ఒక నిరుపేద అన్న మాట ఇది. తన జీవిత కాలంలో ఎన్నీ ఎన్నికలు చూడలేదు, ఎన్ని హామీలు, తేనే బూసిన కత్తిలా అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో భాగంగా భరోసా కోసం అర్హులు, నిరుపేదలు ఎదురు చూస్తున్నారు. వయోపరిమితి దాటిన నిరుద్యోగులు రూ.4 వేల భృతి కోసం ఎదురు చూస్తున్నారు. వృద్ధాప్య పింఛన్ కోసం కేసీఆర్ పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులు, తాజాగా కాంగ్రెస్ పాలన చేపట్టాకా ప్రజాపాలనలో పలువురు అర్హులు దరఖాస్తు చేసుకున్నారు. ఏడాదిన్నర పరిపాలనకు చేరినా ఊసే లేకపోవడంతో అర్హుల్లో నిరాశ నిస్పృహలు నెలకొన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అయిదేండ్ల కాలంలో ఆఖరి దశలోనైనా అమలయ్యేనా సందిగ్ధంలో అర్హులు నిరీక్షి స్తున్నారు. పాలకులారా జర ఆలోచించండి. నాటి పాలకుల్లా గాకుండా నేటి పాలకుల్లా సత్తా చూపాలని మొర పెట్టుకుంటున్నారు. రుణంతో గృహం నిర్మాణమయ్యేనా? నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాం నుంచి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, వయా బీఆర్ఎస్ నుంచి గృహ నిర్మాణ పథకాలు సత్ఫలితాలు ఇవ్వడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూంలు అర్హులకు అందకుండా పోయాయి. పునాది వరకు ఇల్లు నిర్మాణం చేసుకుంటే మొదటి విడత రూ.లక్ష ఇస్తామంటున్నా డబ్బులు లేనోళ్ళు సంశయం ఉండిపోయారు. ప్రస్తుతం సైతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సందిగ్ధ పరిస్థితి ఎదురైంది. గత ప్రభుత్వాల మాదిరిగానే ఇండ్ల నిర్మాణానికి ముందడుగు వేసున్నట్లు విశదమవుతున్నది. మహిళా సంఘాల ద్వారా రుణం అందించి గృహ నిర్మాణం జరిపిస్తామనడం నమ్మశక్యంగా లేదని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. రుణం వద్దు గృహం నిర్మించి ఇవ్వండి అని లబ్ధిదారులు అంటున్నారు. కొందరిని అన్నిసార్లు మోసం చేయవచ్చు. అందరిని అన్ని సార్లు మోసం చేయగలమా? అని ఆలోచించండని విజ్ఞులు హితవు చెబుతున్నారు. ఎందుకంటే ఖిస్థానికఖి కాలం జరా ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే మంచిది అంటున్నారు.

## వరంగల్ లో సిటీయాక్ట్ ఇప్పుడు ఎందుకు తేవాల్సి వచ్చింది

### కాంగ్రెస్ సర్కార్ కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతుంది

### మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి

*పరకాల ఏప్రిల్ 9 (ప్రభాత వార్త)*

వరంగల్ లో సిటీ యాక్ట్ ఇప్పుడు ఎందుకు తేవాల్సి వచ్చిందని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఈనెల 27న ఆవిర్భావ సభ పెడుతుందంటే కాంగ్రెస్ ఎందుకు భయపడుతుందని, సభ నేపథ్యంలోనే సిటీ యాక్ట్ తీసుకొచ్చారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో పార్టీలు ఎక్కడైనా సభలు, సమావేశాలు పెట్టుకోవచ్చని, గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎన్ని సభలు పెట్టుకోలేదని గుర్తు చేశారు. అధికారంలో



ఉన్న కాంగ్రెస్ సర్కార్ కుట్రలు, కుతంత్రాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పరిపాలన ప్రజలకు తెలియదా? ప్రజలన్ని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయడానికి ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఈనెల 27న పార్టీ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవం విజయవంతంగా జరిగి తీరుతుందని విజయపాల్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## జై బాపు,జై భీం,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజలలోకి తీసుకెళ్ళాలి.

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి.

*శాయంపేట, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త)*

జై బాపు, జై భీం, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి నాయకులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండలంలోని నేరేడుపల్లి, అప్పయ్యపల్లి, ప్రగతి సింగారం గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో కలిసి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షి గా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగాన్ని మార్చాలని అనడం బీ జే పీ పతనానికి నాంది అని అభివర్ణించారు. రాజ్యాంగంతోనే బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో న్యాయం జరుగుతుందని అన్నారు. కేంద్రం రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ ఇంచార్జ్ ప్రణయ్ దీప్, కాంగ్రెస్ నాయకులు చల్లా చక్రపాణి, పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మారెపల్లి రవీందర్, రఘుపతి రెడ్డి, ఆది రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, నిమ్మల రమేష్, హైదర్ సమ్మిరెడ్డి, రాజు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

### -బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరేగంటి నాగరాజుగౌడ్

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి కేయూ ప్రెస్‌నోట్ కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో బీసీ విద్యార్థి సంఘం సమక్షంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత నిన్నటి రోజున ఇందిరాపార్క్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చెప్పి దీక్ష ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఏప్రిల్ రెండో తారీఖున ఢిల్లీలో జరిగినటువంటి మహాధర్నా అంతా కూడా తుపేల్ ధర్నా అని చెప్పి మాట్లాడిందని, దాన్ని పూర్తిగా ఖండిస్తూ ఉన్నామని వెంటనే ఆ మాటలు వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే గురించి గానీ బీసీల గురించి గానీ మాట్లాడే నైతిక హక్కు కవితకు లేదని చెప్పి హెచ్చరించారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బీసీలకు చేసింది ఏమీ లేదని బిసి మహనీయులను గుర్తించిన రోజు లేదని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఏ ఒక్క రోజు కూడా నివాళులర్పించిన సందర్భం లేదని మండిపడ్డారు. ఇవాళ ప్రతిపక్షంలో ఉండి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 10సంవత్సరాల కాలంలో చేయకుండా నిర్లక్ష్యం చేసి ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన వాటిని చెత్త బుట్టలో పడేసినటువంటి చరిత్ర వీరిదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయితే మా కుర్చీలు ఖాళీ అవుతాయని రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ మనుగడ దెబ్బతింటుందని చెప్పి తన కల నీరుగారి పోతుందనేమో అనే ఎమ్మెల్సీ కవితకు భయం పట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు శగంటి సుమన్ రాజ్, ఉపాధ్యక్షులు అజయ్ సింగ్, కోశాధికారి రవితేజ, ప్రధాన కార్యదర్శి భీమన్న, బిసి విద్యార్థి సంఘం నాయకులు అన్వేష్ , గణేష్ ,కిరణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## మోడీ పాలన చూసి ప్రపంచ దేశాలే మెచ్చుకున్నాయి

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండల కేంద్రంలో భాజపా మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల అధ్యక్షుడు పైడాకుల మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రచారి హాజరై 2014 నుంచి నేటి వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి



కార్యక్రమాల గురించి వివరించారు. భాజపా ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటికి బియ్యం, జాతీయ రహదారుల అభివృద్ధి, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ఇంటింటికి మరుగుదొడ్డి ఇంకా ఎన్నో కార్యక్రమాలు భాజపా చేస్తుందని, నరేంద్ర మోడీ పరిపాలన చూసి ప్రపంచ దేశాలే మెచ్చుకుంటున్నానని కొనియాడారు. భవిష్యత్తులో భాజపా అభివృద్ధి కోసం గ్రామ గ్రామాల్లో ఇంటింటికి బిజెపి అనే కార్యక్రమంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున బిజెపి ని బలోపేతం చేయాలని క్రియాశీల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు యాదగిరి గౌడ్, రాజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, సంతోష్, నాగేశ్వరరావు, మహేష్, గిరిబాబు, నాగరాజు, కుమారస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భూక్య జవహర్ లాల్**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన అకాల వర్షాలతో జిల్లా వ్యాప్తంగా రైతన్నలు తీవ్రంగా నష్టపోయారని, వారిని ప్రభుత్వం ఆదుకునేందుకు తక్షణ సాయం అందించాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భూక్య జవహర్ లాల్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.. ఆరుగాలం శ్రమించిన అన్నదాతలకు పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షాలు తీవ్రంగా నష్టం చేసిందని, వరి, మిర్చి, మొక్కజొన్న, అరటి, మామిడి, బొప్పాయి ఇతర పంటలు వేసిన రైతులు అప్పుల పాలయ్యే పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అప్పుల ఊబిలో ఉన్నామని చెప్పి ఐదేళ్లు పాలించే విధంగా ఉందని, పంట నష్టపోయిన రైతుల వివరాలను పక్కాగా నమోదు చేసి వారికి పరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, మంత్రి సీతక్క ములుగు జిల్లాలోని పలు మండలాల్లో నష్టపోయిన పంటలను పరిశీలించారని, తన పాలన కాలంలో వారికి పరిహారం అందిస్తే గొప్ప విషయమని అన్నారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని అధికారంలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు హామీ ఇస్తున్న రైతులు నమ్మే పరిస్థితిలో లేరని, కేంద్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న పథకాలను రాష్ట్రంలోని రైతులకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అప్పుడే ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని, ఇప్పటికైనా ములుగు జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేలా అధికారులను అప్రమత్తం చేసి తక్షణ సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని జవహర్ లాల్ కోరారు.

## విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత చర్యలను నిలిపివేయాలి

**- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డు జడ్జి జస్టిస్ చంద్రకుమార్**

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించాలంటూ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం డిఎస్ఎ రాష్ట్ర కో కన్వీనర్ మున్నా గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య వక్తలుగా జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ మారేడు వెంకట్ దాస్ పాల్గొని మాట్లాడుతూ 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో 369మంది విద్యార్థుల త్యాగ ఫలితంగా ఏర్పడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఆనాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం 2324ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించిందని, పార్లమెంట్ చట్టం ప్రకారం అప్పటి రాష్ట్రపతి ఉత్తరువులో భాగంగా ఏర్పడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిన ఈ భూమిని కేవలం విద్యారంగ అభివృద్ధికి మాత్రమే ఉపయోగించాలన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ గతంలో హైదరాబాద్ పట్టణానికి దూరంగా ఉన్నదని కానీ, కాలం గడిచిన కొలది అది పట్టణ కేంద్రానికి మధ్యలోకి వచ్చిందని దానితో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై ప్రైవేటు పెట్టుబడిదారుల కన్ను పడిందని, అంతేకాకుండా నాటి ఆంధ్ర పాలకులు తెలంగాణ ప్రాంతంపై కొనసాగించిన వివక్ష అణిచివేత చర్యలలో భాగంగా 400ఎకరాల భూములను రకరకాల కంపెనీలు, సంస్థలకు గత ప్రభుత్వాలు అప్పనంగా అప్పగించాయన్నారు. అలాగే 2004 సంవత్సరంలో చంద్రబాబు ప్రభుత్వం ఐఎంజి భారత్ అనే ప్రైవేట్ కంపెనికి 400ఎకరాల భూమిని కేటాయిస్తూ చేసుకున్న ఒప్పందాన్ని 2006 సంవత్సరంలో వై.యస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిన తర్వాత ఆ ప్రైవేట్ సంస్థ ప్రభుత్వ నిర్ణయంపై హైకోర్టు, సుప్రీంకోర్టులలో సవాల్ చేసిందని, పై రెండు ఉన్నత న్యాయస్థానాలు ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ 2024 సంవత్సరంలో తీర్పునిచ్చాయి. తదనంతరం అట్టి కంచె గచ్చిబౌలిలోని 400ఎకరాల భూమిని గిబిIIదికు అప్పగించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంచె చేను మేసినట్లుగా యూనివర్సిటీ భూములను అభివృద్ధి చేస్తామని బుకాయిస్తున్నదని, విద్యారంగ అభివృద్ధి కోసం, భవిష్యత్ తరాల అవసరం కోసం యూనివర్సిటీ భూములను కాపాడవలసిన బాధ్యత కలిగిన ప్రభుత్వమే నేడు అందుకు విరుద్ధంగా ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పడానికి పూనుకోవడం అన్యాయం, అక్రమమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం యొక్క కపట నాటకాన్ని, మోసాన్ని బట్టబయలు చేసిన యూనివర్సిటీ విద్యార్థులపై అణిచివేత చర్యలకు పూనుకోవడాన్ని తెలంగాణ సమాజం సహించదని వారన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ శ్రవణ్, కో-కన్వీనర్ గణేష్ మాట్లాడుతూ నాటి ఆంధ్రపాలకుల బాటలోనే నడుస్తున్న నేటి తెలంగాణ పాలకుల ఎత్తులను జిత్తులను తెలంగాణ ప్రజలు చిత్తు చేస్తారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అట్టి 400ఎకరాల యూనివర్సిటీ భూములను వెంటనే తిరిగి యూనివర్సిటీకి అప్పగించాలని, అదేవిధంగా 1975సంవత్సరంలో ఇందిరా గాంధీ ప్రభుత్వంకు కేటాయించిన 2324ఎకరాల భూమిని సర్వే చేసి యూనివర్సిటీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి హక్కులు దాఖలు పరచాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రక్షించుకోవడానికి ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, బుద్ధి జీవులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు, సామాజిక ప్రజా సంఘాలు, మహిళ సంఘాలు పెద్ద ఎత్తున కదిలి సంఘటిత పోరాటం చేయవలసిన అవసరం ఉందని, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పోరాటానికి మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు లింగారెడ్డి, లక్ష్మయ్య, మొయినుద్దీన్, ఓం బ్రహ్మం, విద్యార్థి సంఘాల నాయకులు నరసింహారావు, వడ్డేపల్లి మధు, సంతోష్, రాజేష్ నాగరాజు, స్టాలిన్, శివ, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.




## టీజీసెట్ -2025 నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :

టీజీ సెట్ 2025 నోటిఫికేషన్ విడుదల చేయాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ను ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అనేక మంది విద్యార్థులు టీజీ సెట్ 2025 నోటిఫికేషన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అని అన్నారు.సాధారణంగా ప్రతి సంవత్సరం తొలి త్రైమాసికంలో ఈ నోటిఫికేషన్ విడుదలవుతుండగా, ఈసారి అది ఆలస్యమవుతోంది , పీజీ సెట్ మెంబర్ సెక్రటరీ నరేష్ కుమార్ రెడ్డి ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌గా నియమించబడ్డా నోటిఫికేషన్ విడుదలకు ఆలస్యం జరుగుతోందని అన్నారు . తెలంగాణలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల కోసం సెట్ లేదా నెట్ అర్హత అవసరం. ప్రత్యేకంగా ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ కళాశాలలో బోధనకు సెట్ అర్హత ఉన్న అభ్యర్థులకు మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయి. దీంతో, ఇటీవల పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులు టీజీ సెట్ 2025 నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ తక్షణ చర్యలు చేపట్టి నోటిఫికేషన్ త్వరగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఉడతా గణేష్ పీడీఎస్‌యు నాయకులు రమేష్. పవన్. కళ్యాణ్. తదితరులు పాల్గొన్నారు.




## గ్రామైక్య సంఘాలతోనే న్యాయ సేవా అధికార సంస్థ సేవలు విస్తృతం.

**స్త్రీ జ్ఞానవంతురాలు అయినప్పుడే ఆ కుటుంబ జ్ఞానంతో వర్ధిల్లుతుంది.**

**ప్యారా లీగల్ వాలెంటర్ తోనే పేదలకు న్యాయ విజ్ఞానం అందించడం సాధ్యం.**

**వరంగల్ జిల్లా జడ్జి నిర్మల గీతాంబ, డిఎల్ఎస్ఏ సెక్రెటరీ సాయి కుమార్**

వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త :

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సహకారంతో నిజమైన పేదలకు దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాల వారికి క్షేత్రస్థాయిలో న్యాయ విజ్ఞాన అందించాలంటే, గ్రామైక్య సంఘాల మహిళల ద్వారానే సాధ్యమవుతుందని వరంగల్ జిల్లా జడ్జ్ వరంగల్ జిల్లా జడ్జి నిర్మల గీతాంబ, న్యాయ సేవా అధికార సంస్థ సెక్రెటరీ సాయి కుమార్, బార్ అసోసియేషన్ తీగల జీవన్ గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కోర్టు ఆవరణంలో గల న్యాయ సేవ అధికార సంస్థ సమావేశ మందిరంలో డిఆర్డిఏ సహకారంతో గ్రామైక్య సంఘాల మహిళలకు, పారాలిగల్ వాలంటీర్లకు (సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులకు) న్యాయవిజ్ఞానం అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా జడ్జి నిర్మల గీతాంబ తో పాటు, డిఎల్ఎస్ఏ సెక్రెటరీ సాయి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి జిల్లా కేంద్రం తో పాటు తాలూకా స్థాయిలో న్యాయ చట్టాలపై అవగాహన లేని పేదల కోసం పనిచేయడం జరుగుతుందని తెలిపారు. దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల వారికి హక్కులపై అవగాహన కల్పించి వివరణ విభిన్న సమస్యలను పరిష్కరించుటకు ప్యారా లీగల్ వాలంటర్ పాత్ర కీలకమైందని సూచించారు. కుటుంబంలో స్త్రీ విజ్ఞానవంతురాలు అయినప్పుడే ఆ ఇల్లు అంతా జ్ఞానంతో వర్ధిల్లుతుందని సూచించారు. గ్రామైక్య సంఘాల సమన్వయ సహకారంతోనే న్యాయ సేవా సహకార సంస్థ సేవలు విస్తృతపరచడం చక్కటి వేదిక అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో విభిన్న రకాల కుటుంబ తగాదాలు, గృహింస, వరకట్నం విడాకులు వైవాహిక సంబంధాల పునరుద్ధరణ రైతులు సాగు చట్టాలు మొదలగు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి న్యాయ సహాయం కోసం ప్యారలిగల్ వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈ అవగాహన సదస్సులో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ సురేష్ గారు, డిఆర్డిఏ డీపీఎంలు అనిత, భవాని ఏపీఎంలు ప్రేమ్ రాజ్ సుధాకర్, సీసీ గోలి కొమరయ్య, జిల్లా సమైక్య ప్రతినిధులు మాజీ, ప్రతినిధులు వివిధ మండలాల సమైక్యల అధ్యక్ష కార్యదర్శులు, సోషల్ యాక్షన్ సభ్యులు రజిత సమ్మక్క, మీనా జనగాం మోనిక కవిత శ్వేత వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు న్యాయ సేవాధికార సంస్థ ఉద్యోగులు సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.






# బిజెపి పార్టీతో రాష్ట్రం అభివృద్ధి. ..

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్ర రెడ్డి

_శాయంపేట,ఏప్రిల్ 9, (ప్రభాతవార్త)_

బిజెపి పార్టీతో రాష్ట్ర అభివృద్ధికి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్ర రెడ్డి అన్నారు.శాయంపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో బిజెపి క్రియాశీలక సభ్యత్వ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామచంద్ర రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ దేశంలో బిజెపి ఎన్నికల పరంగా చాలా అభివృద్ధి చెందిందని, ఈ దేశంలో రెండు సీట్లతో మొదలైన బిజెపి ప్రస్థానం నరేంద్ర మోడీ నాయకత్వంలో మూడు పర్యాయాలు ఈ దేశాన్ని పాలిస్తున్నదని, సంస్థగతంగా కూడా బిజెపి పార్టీకి కార్యకర్తల బలం ఉంది ప్రపంచంలోనే ఎక్కువ సభ్యత్వం గల పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ రవికిరణ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీస్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, మాజీ మండల అధ్యక్షుడు గడ్డం రమేష్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు మంద సురేష్,మండల ఉపాధ్యక్షుడు మోత్కూరు సత్యనారాయణ, భూత అధ్యక్షులు కడారి చంద్రమోళి, బత్తుల రాజేష్, పున్నం సాంబయ్య ముల్కనూరి వెంకటేష్, మంద మధు,మూడేళ్ల పైడి, కొంగరి సుధాకర్ కన్నెబోయిన రమేష్, పున్నం సాంబయ్య, ఎర్ర తిరుపతిరెడ్డి, గొండ శ్రీనివాస్, సీనియర్ మేకల సుమన్, భూతం తిరుపతి, కోమటి రాజశేఖర్, బత్తుల రవి, పాల్గొన్నారు.



# పాఠశాలకు చేసిన సేవలు మరువలేనివి

## జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణినిఘనంగా

## అటెండర్ పదవి విరమణ మహోత్సవం

_ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):_

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించిన అటెండర్ మంద సరోజన బుధవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి రాధిక ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి డి పాణిని హాజరై మాట్లాడుతూ.. 36 సంవత్సరాల పాటు విద్యాసేవలో అధికారుల, ఉపాధ్యాయుల మన్ననలను అందుకుంటూ విద్యార్థుల అభివృద్ధికి పాటు పడిన అటెండర్ మంద సరోజన సేవలు మరువలేనిదని, 36 సంవత్సరాలుగా పాఠశాలకు చేసినా సేవలను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని, ఉద్యోగం పొందిన ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి, పదవి విరమణ ఒక పండగ లాంటిదని అన్నారు. అనంతరం మంద సరోజన కు పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు బాబురావు, కిరణ్, కిషోర్, ఫిరోజ్, మహేష్, జోత్స్న, వేణు, మోహన్, చేరాలు, రాజయ్య, చెన్నకేశవ, సుకన్య, స్రవంతి, సుమలత, స్వప్న, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఫరీనా బేగం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహంకాళి ఆలయ భూమిలో భూమి పూజ

## ప్రహరీ నిర్మాణానికి సర్వం సిద్ధం,

## ఏండ్ల కొట్లాటకు తెర

_హసన్ పర్తి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త._

హసన్ పర్తి మండల కేంద్రంలో జాతీయ రహదారిని అనుకొని ఉన్న, ప్రముఖ మార్కండేయ దేవాలయ సమీపంలోని మహంకాళి అమ్మవారి ఆలయ భూమి పంచాయతీ ముగిసింది. గురువారం స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఆలయం చుట్టూ ప్రహరీని నిర్మించుటకు భూమి పూజ చేశారు. అనేక సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు, ఆలయ సమీప ఇంటి యజమానికి జరుగుతున్న భూ వివాద పరిష్కారం ముగిసిన ట్లయింది. గ్రామస్తులు ఆలయ భూమి కబ్జాకు గురైందంటూ ఏళ్ల తరబడి కొట్లాడిన విషయం తెలిసింది. గ్రామస్తులు ఇట్టి విషయాన్ని ఎండోమెంట్ అధికారులకు, మున్సిపాలిటీ అధికారులకు, పోలీసు అధికారులకు, స్థానిక ఎమ్మెల్యే దృష్టి సైతం తీసుకుపోవడం జరిగింది. ఎలాగైనా దేవస్థాన భూమి అధికారులు రక్షి      ంచి, గ్రామస్తుల పోరాటాన్ని గెలిపిస్తారని ఆశతో ఎదురుచూస్తున్నారు. కానీ అకస్మాత్తుగా గురువారం కార్పోరేటర్ భూమి పూజ చేసి ప్రహరి నిర్మాణానికి చర్యలు చేపట్టడం గ్రామస్తులను విస్మయానికి గురి చేసింది. ఏళ్ల తరబడి ఆలయ భూమి రక్షి      ంచబడాలని కొట్లాడిన ప్రజలు, ఆలయానికి భూమి రాకుండా పోవడం ఏమిటని చర్చించుకోవడం జరుగుతుంది. ఏళ్ల తరబడి ఆలయ భూమిని కబ్జా చేశారంటూ సమీప వ్యక్తిని నిందించిన వారే,నేడు దగ్గర ఉండి ఆ వ్యక్తికి మార్గం చూపడం పట్ల భూమి డివిజన్ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఏ అధికారి చూపని పరిష్కార మార్గాన్ని గ్రామంలో కొంతమంది వ్యక్తులు చూపడం అభినందనీయమని మరికొంతమంది పేర్కొనడం కోసం మెరుపు. ఈ భూమి పూజ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, అనుమండ్ల విద్యాసాగర్, పెద్దమ్మ శ్రీనివాస్, మేకల హరిశంకర్, మారం తిరుపతి, జన్ను కిషన్,దికొండ బిక్షపతి, చెన్నూరి శ్రీనివాస్,సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను తక్షణమే విడుదల చేయాలి

## - కాయూ కాంట్రాక్ట్ అ.ప్రొ. కోఆర్డినేషన్ కమిటీ డిమాండ్

_ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :_

రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న 1270మంది కాంట్రాక్ట అధ్యాపకులను క్రమబద్ధీకరించిన తర్వాతనే యూనివర్సిటీలలో కొత్త రిక్రూట్మెంట్ చేపట్టాలని, అదేవిధంగా ఇటీవల తీసుకొచ్చిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలని బుధవారం డిమాండ్ చేస్తూ ఉన్నత విద్యా మండలి కార్యాలయం దగ్గర నిరసన వ్యక్తం చేస్తున్న అనేకమంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను పోలీసులు అరెస్టు చేయడాన్ని కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేషన్ కమిటీ నేతలు తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను ఈరోజు తెల్లవారుజామున నుండి 40మందికి పైగా అధ్యాపకులను అక్రమంగా అరెస్టు చేసి వారి కుటుంబాలను తీవ్ర మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ చర్యలను కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ తీవ్రంగా ఖండిస్తున్నారు. అనేక సంవత్సరాలుగా యూనివర్సిటీలలో యూనివర్సిటీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న కాంట్రాక్ట్ ప్రొఫెసర్లు తమ న్యాయమైన డిమాండ్‌ను కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగానే అమలు చేయమని కోరితే ప్రజా పాలనలో అది నేరంగా మారుతుందా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. అరెస్టు చేసిన అధ్యాపకులను తక్షిణమే విడుదల చేయాలని కేయూ కాంట్రాక్టు కోఆర్డినేషన్ కమిటీ నేతలు డా. సాదు రాజేష్, డా. మాదాసి కనకయ్య, డా. బి సతీష్ తదితరులు డిమాండ్ చేశారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

_హసన్ పర్తి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త._

హనుమకొండ భీమారం లోని జగతి గార్డెన్స్ నందు వర్ధన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బచ్చలి లక్షీ ౹ వీరస్వామి గార్ల కుమారుడు గణేష్ సాహస్ర ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే



విశ్రాంత ఐపీఎస్ అధికారి ..శ్రీ కేఆర్ నాగరాజు, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్, రావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న గౌడ్, పెద్దమ్మ నరసింహా రాములు, వీసం సురేందర్ రెడ్డి, అరెల్లి వెంకటస్వామి, గడ్డం శివరాం, యాదగిరి గౌడ్, సాంబయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం..

_ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :_

తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని హైదరాబాదులో సదస్సు నిర్వహించుకోవడానికి వెళ్తున్న వాళ్లను రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీ కాంటాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లలో అర్ధరాత్రి నుండి అరెస్టు చేయడం దారుణమైన విషయం అన్నారు. గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న యూనివర్సిటీ టీచర్లను అరెస్టు చేయడం అప్రజా స్వామీకం దీనిపై యావత్ సమాజం స్పందించాలని పౌర సమాజాన్ని కోరుతూ కాంగ్రెస్



పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో, గతంలో ప్రతిపక్షంగా ఉన్నప్పుడు కూడా అసెంబ్లీ సాక్షిగా మమ్మల్ని అందరినీ క్రమబద్ధీకరిస్తామని చెప్పి విస్మరించడం. ఎంతో అనుభవం కలిగిన మాలాంటి అధ్యాపకులను అఘోర పరచడం ప్రభుత్వానికి శ్రేయస్కరం కాదన్నారు. గత టిఆర్ఎస్ ఆయాంలో జెఎల్, డి ఎల్ రెగ్యులరైజ్ చేశారని అలాగే అనేక రాష్ట్రాలలో ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, పంజాబ్ లాంటి రాష్ట్రాలు వారి సర్వీసును క్రమబద్ధీకరించారని అలాగే సుప్రీంకోర్టు వివిధ సందర్భాలలో యూనివర్సిటీ కాంటాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అందరిని నిజామాబాద్ స్వీకరించాలని అనేక జడ్జిమెంట్‌ల ద్వారా పేర్కొన్న నేపథ్యంలో మమ్మల్ని రెగ్యులరైజ్ చేయకుండా ఇలాంటి అరెస్టులను ప్రభుత్వం ప్రోత్సహించడం యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బైరి నిరంజన్, డాక్టర్ పరశురాం, డాక్టర్ కర్ణాకర్ రావు, డాక్టర్ జితేందర్ రెడ్డి, డాక్టర్ సాధు రాజేష్, డాక్టర్ శ్రీధర్ లోతు తీవ్రంగా ఖండించారు.

# పూలే జయంతిని విజయవంతం చేయండి

## ఆర్టీసీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఎం సాంబయ్య

_ఏప్రిల్ 9, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :_

ఈనెల 11న ఉదయం 10 గంటలకు ఆర్టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో జరిగే మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని విజయవంతం చేయాలని ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా



కార్యదర్శి ఎం సాంబయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. 11వ తారీకు శుక్రవారం ఉదయం 10 గంటలకు వరంగల్ రీజియన్ లోని 9 డిపోల బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయం కి ఉదయం 10 గంటలకు రావాలని జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.